మన
# నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక

RNI : TGTEL/25/A4284

www.mananationalistvoice.com epaper.mananationalistvoice.com

రిపోర్టర్లు కావలెను
మన నేషనలిస్ట్ వాయిస్ తెలుగు దిన పత్రిక
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9666023180.8096660656 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 118 | 25 బుధవారం, మార్చి 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ట, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం

## ఇవి వాహనాలపై 20శాతం డిస్కౌంట్

పెద్ద ఎత్తున ఇవి ఛార్జింగ్ సెంటర్లు ఏర్పాటు

ముందుకు వచ్చిన మహింద్రా తదితర కంపెనీలు

రవాణామంత్రిపొన్నంప్రభాకర్



**హైదరాబాద్,మార్చి24 నేషనలిస్ట్ వాయిస్**

హైదరాబాద్ నగరంలో వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అందుకోసం ఎలక్ట్రిక్ వాహనాలు (ఈవీ) తీసుకువస్తున్నట్లు తెలిపారు. రూ.1000 కోట్ల ఆదాయం నష్టమైనా ఈవీ వాహనాలు తీసుకొస్తున్నామని వివరించారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ విలేకర్లతో మాట్లాడుతూ.. కాలుష్యాన్ని నివారించాలనే ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చామన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో పని చేస్తున్న ఉద్యోగులకు ఈవీ వాహనాలపై 20 శాతం డిస్కౌంట్ ఇస్తున్నామని ప్రకటించారు. తెలంగాణ కాలుష్య రహిత రాష్ట్రంగా ఉండాలని ప్రయత్నిస్తున్నామని.. అందుకోసం ఈ ప్రయత్నం తీసుకువచ్చామని మంత్రి పొన్నం తెలిపారు. ఈవీ ఆటోలతోపాటు బస్సులను సైతం తీసుకుని వస్తున్నామన్నారు. నగరాన్ని క్యూర్ చేయాలని ఈ కార్యక్రమం చేపట్టామని వివరించారు.

వివరాలు 2లో

## త్వరలో 'సాదాబైనామా' పరిష్కారం

కొనుగోలుదారు అఫిడవిట్ ఇస్తే సరిపోతుంది

దరఖాస్తుదారులకు మేలు జరిగేలా జీ.ఓ. 76

శాసన మండలిలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



02

## కోవిడ్ విషాదాలను మరచిన ప్రధాని మోడీ

మండిపడ్డ విపక్ష నేత రాహుల్



02



02

బడ్జెట్‌ను కూడా జీర్ణించుకోలేని

# బిఆర్ఎస్

- ఏం తప్పు చేశామని అంతలా విమర్శలు
- విద్యార్థులకు అల్పాహారం ఇవ్వడం తప్పా
- మహిళలను కోటీశ్వరులను చేయాలనుకోవడం తప్పా
- బీమా పథకంలో ఆదుకోవాలనుకోవడం సరికాదా
- బడ్జెట్ ప్రతులు చించి ఎందుకు పారిపోయారు
- గతంలో అసెంబ్లీలో మాట్లాడే పరిస్థితి ఉండేదా
- బడ్జెట్‌పై చర్చకు సమాధానంలో బిఆర్ఎస్‌పై భట్టి చురకలు

## రాష్ట్ర మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం

అర్హులైన జర్నలిస్టులకు కార్డుల మంజూరు

ఏప్రిల్ మొదటివారంలో తిరిగి సమావేశం

02

గ్యాస్ కొరతపై అసెంబ్లీ ముట్టడి

గన్ పార్క్ వద్ద

## బీఆర్ఎస్ నేతల భారీ నిరసన

**హైదరాబాద్/హుజురాబాద్ 24 మార్చి నేషనలిస్ట్ వాయిస్**

రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా నెలకొన్న వంట గ్యాస్ (ఎల్‌పీజీ) కొరతను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ మంగళవారం అసెంబ్లీ వద్ద భారీ ఆందోళన చేపట్టింది.

వివరాలు 2లో





## పశ్చిమాసియా ఉద్రిక్తతలు

ప్రధాని మోడీకి ట్రంప్ ఫోన్

**న్యూఢిల్లీ,మార్చి24నేషనలిస్ట్ వాయిస్**

పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మంగళవారంనాడు ఫోన్ చేశారు. పశ్చిమాసియాలో కొనసాగుతున్న పరిస్థితులు, హోర్ముజ్ జలసంధి తెరిపించాల్సిన అవసరంపై ఇరువురు నేతలు చర్చించారు.

వివరాలు 2లో

ఢిల్లీ అసెంబ్లీ స్పకర్‌కు

# బెదిరింపు మెయిల్

మోడీ,అమిత్ షా,జైశంకర్‌లను కూడా లేపేస్తామని హెచ్చరిక

ఢిల్లీ మెట్రో, అసెంబ్లీ లకు బాంబు బెదరింపులు



**న్యూఢిల్లీ,మార్చి24నేషనలిస్ట్ వాయిస్**

దేశంలోని ప్రముఖులను హతమారుస్తామంటూ ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్ విజేందర్ గుప్తాకు ఒక బెదిరింపు ఈ మెయిల్ వచ్చింది. దీంతో ఈ అంశంపై భద్రతా సిబ్బంది, అధికారులు దృష్టిసారించి తగిన చర్యలు చేపట్టారు. మంగళవారం తనకు బెదిరింపు మెయిల్ వచ్చిందని స్పీకర్ విజేందర్ గుప్తా అధికారులకు తెలిపారు.

వివరాలు 2లో

## రీజనల్ స్పోర్ట్స్ ఆఫీసర్‌గా రింకూ సింగ్

నియామక పత్రం అందించి అభినందించిన సిఎం యోగి



02

# గ్యాస్ కొరతపై అసెంబ్లీ ముట్టడి గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ నేతల భారీ నిరసన

మొదటిపేజీ తరువాయి

గన్ పార్క్ వద్ద ఉన్న అమరవీరుల స్తూపం సాక్షిగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిరసన వ్యక్తం చేశారు. ఖాళీ గ్యాస్ సిలిండర్ల ఆకారంలో ఉన్న ప్లకార్డులు చేబూని ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వంద్వ వైఖరిపై ధ్వజంఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, గ్యాస్ కొరత విషయంలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు నెపం నెట్టుకుంటూ సామాన్యులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని విమర్శించారు.

### . సామాన్యుడిపై భారం:

అంతర్జాతీయ కారణాలు చూపుతూ కేంద్రం, సరఫరా బాధ్యత తమది కాదంటూ రాష్ట్రం తప్పించుకుంటున్నాయని.. దీనివల్ల సామాన్య గృహిణులు, హోటల్ యజమానులు రోడ్డున పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నల్లబజారుకు అడ్డా: గ్యాస్ సిలిండర్ల కొరతను సాకుగా చూపి కొందరు అక్రమార్కులు బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు విక్రయిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. వెంటనే స్పందించాలి: గ్యాస్ సరఫరాను యుద్ధప్రతిపాదికన పునరుద్ధరించాలని, ప్రజల ఇబ్బందులను తొలగించాలని డిమాండ్ చేశారు.

### నిరసనలో పాల్గొన్న నాయకులు

ఈ నిరసన కార్యక్రమంలో హుజూరాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి మాజీ మంత్రులు, పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మరియు ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. గన్ పార్క్ నుండి అసెంబ్లీ వరకు ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నించిన నాయకులను పోలీసులు అడ్డుకోవడంతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది.

### ప్రధాన డిమాండ్లు:

– రాష్ట్రవ్యాప్తంగా నిరంతరాయంగా గ్యాస్ సిలిండర్ల సరఫరా జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.– గ్యాస్ ధరల నియంత్రణపై అసెంబ్లీలో ప్రత్యేక చర్చ జరపాలి. – గ్యాస్ కొరతపై కేంద్రంతో మాట్లాడి వెంటనే అదనపు కోటాను సాధించాలి.



# బడ్జెట్‌ను కూడా జీర్ణించుకోలేని బిఆర్ఎస్

మొదటిపేజీ తరువాయి

**హైదరాబాద్,మార్చి24నేషనలిస్ట్ వాయిస్**

బడ్జెట్‌లో మేం ఏం తప్పు చేశామని బీఆర్ఎస్ ప్రశ్నిస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. విద్యార్థులకు ఉదయం అల్పాహారం ఇవ్వడాన్ని కూడా ఓర్వలేకపోతే ఎలా? అని ప్రశ్నించారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా శాసనసభలో ఆయన మాట్లాడుతూ.. కుటుంబాలకు బీమా సౌకర్యం కల్పించడం నేరమా అని నిలదీశారు. కుటుంబంలో పెద్ద మరణిస్తే.. ఆ కుటుంబ పరిస్థితి తలకిందులైపోతుంది. అలాంటి కుటుంబాలకు ఆర్థిక సమస్యలు ఉండకూడదని బీమా కల్పించాం. సంక్షేమ పథకాల గురించి చెబుతుంటే.. వినడానికి బీఆర్ఎస్‌కు సమయం లేదా? క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు కావాలని ఉద్యోగులు పదేళ్ల నుంచి అడుగుతూనే ఉన్నారు. గతంలో వారు మాట్లాడేందుకు కూడా భయపడే పరిస్థితి కల్పించారు. గతంలో నేను ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వలేదు. డిప్యూటీ సీఎం హోదాలో బడ్జెట్ ప్రవేశ పెడితే.. బడ్జెట్ పత్రాలు చించి సభ నుంచి వెళ్లిపోయారు. బీఆర్ఎస్ సభ్యులు చెప్పిందే మేం వినాలి.. వినకపోతే మేం వెళ్లిపోతామంటున్నారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా పని చేస్తున్నాం. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని చులకనగా చూడకండి అంటూ భట్టి చురకలంటించారు. రైతు భరోసా పథకాన్ని బీఆర్ఎస్ ఎన్నికల స్కీమ్‌గా మార్చుకుంది. 2018లో ప్రజలు ఓట్లేసేందుకు క్యూలైన్‌లో ఉండగా.. రైతు భరోసా నిధులు జమచేశారు. మేం ఎప్పుడూ ఎన్నికల కోసం రైతు భరోసా నిధులు జమచేయలేదు. రైతులు పండించిన ధాన్యానికి క్వింటాకు రూ.500 అదనపు బోనస్ ఇస్తున్నాం. రైతులకు ఉచిత కరెంట్ పథకం పేటెంట్ హక్కు మాదే. వ్యవసాయాన్ని పండగలా చేసిందే కాంగ్రెస్. మా ప్రభుత్వం రాగానే రైతులకు ఒకేసారి రుణమాఫీ చేసింది. మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగకూడదన్నదే బీఆర్ఎస్ ఆలోచన అంటూ దుయ్యబట్టారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్నదే మా లక్ష్యం అని భట్టి విక్రమార్క అన్నారు. ఈ క్రమంలో భట్టి విక్రమార్క ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పదేళ్ల పాటు అధికారంలో ఉండి ప్రజలను, ఉద్యోగులను నిర్బంధించిన వారు.. ఇప్పుడు ప్రజా సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన బ్జడెట్‌ను వినే ఓపిక లేక సభ నుంచి వెళ్ళిపోవడం వారి అహంకారానికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు. గత పదేళ్లుగా ప్రతిపక్షంలో ఉన్న నాకు జరిగిన అవమానాలు రికార్డుల్లో స్పష్టంగా ఉన్నాయి. ప్రజల సమస్యల కోసం మైక్ అడిగితే ఇవ్వని వారు, నేడు మేము ప్రతి అంశానికి సమాధానం ఇస్తామన్నా వినకుండా పారిపోతున్నారని భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక న్యాయం అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, తమ ఆలోచనలన్నీ ప్రజల అవసరాల చుట్టూనే తిరుగుతాయని ఆయన స్పష్టం చేశారు. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయం తీసుకుందని భట్టి తెలిపారు. ఏదైనా కారణంతో ప్రభుత్వ ఉద్యోగి మరణిస్తే ఆ కుటుంబం వీధిన పడకూడదన్న ఉద్దేశంతో రూ. 1.20 కోట్ల ప్రమాద భీమా కల్పించామని, దీనివల్ల 7.50 లక్షల కుటుంబాలకు లబ్ది చేకూరుతుందని వివరించారు. గతంలో ఉద్యోగులను హౌస్ అరెస్టులు చేసి, భయం భయంగా బతికించిన బీఆర్ఎస్ నేతలకు ఈ సంక్షేమం ఇష్టం లేకే సభను వీడారని విమర్శించారు. పేద విద్యార్థులు ఖాళీ కడుపుతో బడికి రావద్దన్న ఆలోచనతో పాఠశాలల్లో అల్పాహార పథకాన్ని ప్రవేశపెట్టామని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. వారంలో మూడు రోజులు పాలు, మరో మూడు రోజులు రాగిజావ అందించాలని నిర్ణయించామన్నారు. అంతేకాకుండా, ఇంటర్ విద్యార్థులకు కూడా మొట్టమొదటిసారి మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయబోతున్నామని, ఈ అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక ప్రతిపక్షం బ్జడెట్ కాగితాలు చించి చెవిలో పెట్టుకుని వెళ్ళిపోయారని ఎద్దేవా చేశారు. వ్యవసాయాన్ని పండుగ చేయడమే కాంగ్రెస్ లక్ష్యమని చెబుతూ, ఉచిత విద్యుత్ అనేది కాంగ్రెస్ పార్టీ పేటెంట్ అని ఆయన పునరుద్ఘాటించారు. రాష్ట్రంలోని 29 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్ అందించేందుకు రూ. 14 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. రైతు భరోసా కింద కేవలం తొమ్మిది రోజుల్లోనే తొమ్మిది వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశామని, గత ప్రభుత్వంలాగా ఓట్ల కోసం ఔటర్ రింగ్ రోడ్డును కుదువబెట్టి డబ్బులు పంచే సంస్కృతి తమది కాదని హితవు పలికారు. సన్నధాన్యం పండించే రైతులకు క్వింటాల్‌కు రూ. 500 బోనస్ ఇస్తామని చెప్పిన మాటను నిలబెట్టుకుంటామని భరోసా ఇచ్చారు. మత, ప్రాంత భేదం లేకుండా రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు రూ. 5 లక్షల ప్రమాద భీమా కల్పించామని, ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి, ఆర్టీసీ ఉచిత ప్రయాణం వంటి పథకాల కోసం రూ. 50 వేల కోట్లు కేటాయించామని భట్టి విక్రమార్క వివరించారు. వ్యక్తులుగా తాము చిన్నవాళ్ళం కావచ్చు కానీ, తాము చేపట్టిన ప్రజాస్వామ్య ప్రక్రియను మన్నించి చర్చలో పాల్గొనాల్సింది పోయి, 'ఆడలేక మధ్యలో ఓడు' అన్నట్టుగా బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా తెలంగాణ ప్రజల జీవితాల్లో మార్పు కోసం తమ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని ఆయన ప్రసంగాన్ని ముగించారు.

మొదటిపేజీ తరువాయి

మొదటిపేజీ తరువాయి

# ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్‌కు బెదిరింపు మెయిల్

దేశంలోని ప్రముఖులను హతమారుస్తామంటూ ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్ విజేందర్ గుప్తాకు ఒక బెదిరింపు ఈ మెయిల్ వచ్చింది. దీంతో ఈ అంశంపై భద్రతా సిబ్బంది, అధికారులు దృష్టిసారించి తగిన చర్యలు చేపట్టారు. మంగళవారం తనకు బెదిరింపు మెయిల్ వచ్చిందని స్పీకర్ విజేందర్ గుప్తా అధికారులకు తెలిపారు. దేశంలోని ప్రముఖులను హతమారుస్తామని పేర్కొంటూ ఆ మెయిల్ వచ్చింది. అందులో ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జై శంకర్, ఢిల్లీ సీఎం రేఖా గుప్తా, ఢిల్లీ మంత్రి మంజిందర్ సింగ్ సిర్సా, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ తరంజిత్ సింగ్ సందు వంటి ప్రముఖుల పేర్లు ఉన్నాయి. అలాగే ఢిల్లీ అసెంబ్లీ, విధాన సభ మెట్రో స్టేషన్‌లకు కూడా బాంబు బెదిరింపు వచ్చింది. దీనిపై సమాచారం అందుకున్న భద్రతా సిబ్బంది, అధికారులు వెంటనే అసెంబ్లీ, విధాన సభ మెట్రో స్టేషన్లలో బాంబ్ స్క్వాడ్‌తో, డిస్పోజబుల్ టీమ్స్‌తో తనిఖీలు చేపట్టారు. అసెంబ్లీ ప్రాంగణం, మెట్రో స్టేషన్ పరిసరాల్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ఈ ప్రాంతం మొత్తం హై అలర్ట్ కొనసాగిస్తున్నారు. అయితే, ఇలాంటి బెదిరింపులు రావడం సహజమే అని, అలాగని వాటిని తేలిగ్గా తీసుకోలేమని, అందుకే భద్రతను కట్టుదిట్టం చేశామని ఢిల్లీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ మోహన్ సింగ్ బిష్ట్ అన్నారు. ఈ బెదిరింపులపై తామేమీ భయపడటం లేదని, అసెంబ్లీ సమావేశాలు యథావిధిగా కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. పరిస్థితి అదుపులోనే ఉందని, భద్రత విషయంలో ఎలాంటి ఆందోళనా అవసరం లేదని బీజేపీ ఎమ్మెల్యేలు అన్నారు. ఇక ఢిల్లీ అసెంబ్లీలో బ్జడెట్ ప్రవేశపెడుతున్న సందర్భంగా సీఎం రేఖా గుప్తా కూడా అసెంబ్లీకి చేరుకున్నారు. బెదిరింపు ఈ మెయిల్ ఎక్కడి నుంచి వచ్చిందో తెలుసుకునేందుకు అధికారులు ఆరాతీస్తున్నారు.

# ఇవి వాహనాలపై 20శాతం డిస్కౌంట్

తెలంగాణ ప్రభుత్వంలో పని చేస్తున్న ఉద్యోగులకు ఈవీ వాహనాలపై 20 శాతం డిస్కౌంట్ ఇస్తున్నామని ప్రకటించారు. తెలంగాణ కాలుష్య రహిత రాష్ట్రంగా ఉండాలని ప్రయత్నిస్తున్నామని.. అందుకోసం ఈ ప్రయత్నం తీసుకువచ్చామని మంత్రి పొన్నం తెలిపారు. ఈవీ ఆటోలతోపాటు బస్సులను సైతం తీసుకుని వస్తున్నామన్నారు. నగరాన్ని క్యూర్ చేయాలని ఈ కార్యక్రమం చేపట్టామని వివరించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో ఈవీ వాహనాలకు సబ్సిడీ ఇస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. దేశంలోని వివిధ ప్రధాన నగరాలు.. తీవ్ర కాలుష్యంలో చిక్కుకున్న సంగతి తెలిసిందే. వాహనాల నుంచి వెలువడే కాలుష్యం వల్లే ఈ విధంగా తయారవుతున్నాయని ఇప్పటికే పలు అధ్యాయనాల ద్వారా వెల్లడైంది. ఈ నేపథ్యంలో వాహన కాలుష్యాన్ని అరికట్టేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ ఈ నిర్ణయం తీసుకుంది. ప్రజా పాలన ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిరు ఢిల్లీ లాగ హైదరాబాద్ కాలుష్యం కావద్దని ఉద్దేశ్యంతో ఈవీ పాలసీ తీసుకొచ్చిందన్నారు. పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి ప్రభుత్వం ఈవి పాలసీ తీసుకొచ్చింది..ఈవీ పాలసీ తో జీరో రోడ్ టాక్స్ ,జీరో రిజిస్టేషన్ టాక్స్ మినహాయింపు ఉంటుంది.. దాని ద్వారా దాదాపు వెయ్యి కోట్లు ప్రభుత్వం నష్టపోయిన ఈవీ పాలసీ నీ ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది..ఈవి పాలసీ వచ్చిన తర్వాత ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం భారీగా పెరిగింది.. అందువల్ల ఇటీవల రవాణా శాఖ సమీక్షా సమావేశం లో ప్రభుత్వం ఉద్యోగులకు ప్రోత్సాహం ఇవ్వాలని తయారీ దారులను కోరడం జరిగింది.ప్రభుత్వ సంస్థలకు , హైర్ లేదా డిపా÷–టం÷–మెంట్ లు కొనుగోలు చేస్తే ఈవీ వాహనాలు కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు..ఈవి వాహనాలకు అన్ని ప్రాంతాల్లో ఈవి ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం జరిగింది..కంపెనీ దారులు ప్రభుత్వ ఉద్యోగులకు 10–20 శాతం వారు డిస్కౌంట్ ఇస్తారు.. మహేంద్ర ఎలెక్టిక్స్, ఆథర్ ఎనర్జీ, గ్రావిటన్ మోటార్స్,ఓలా తో పాలు పలు కంపెనీలు ముందుకు వస్తున్నాయి..క్యూర్ ఏరియా లో ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తున్నాయి.. క్యూర్ ఏరియా లో డీజిల్ ఆటో లు కూడా రిట్రెరోఫిట్ గా మార్చి నడపాలని నిర్ణయం తీసుకుంది.. రెడ్కో ద్వారా కూడా ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం జరుగుతుంది.. ఆర్థిక మంత్రికి శాసన మండలి లో చెప్పడం జరిగింది.. ప్రజా ప్రతినిధులు ఈవి వాహనాలకు లోన్ తీసుకునేలా చెప్పడం జరిగింది.. ముందుగా ఉద్యోగులకు ప్రథమ పౌరుడు సిఎస్ ,ఉద్యోగ సంఘాల నాయకులు ఈవీ వాహనాన్ని బుక్ చేసుకుంటున్నారని మంత్రి తెలిపారు.15 సంవత్సరాలు దాటిన వాహనాలు స్క్రాపేజీ కి పంపిస్తున్నాం.. రవాణా శాఖ లో అనేక సంస్కరణలు తీసుకొస్తున్నాం.. తెలంగాణ లో నిన్న వాహన్ పోర్టల్ లోకి చేరాం.. వాహనాన్ని కొనుగోలు చేసినప్పుడు షో రూమ్ లోనే రిజిస్టేషన్ చేసుకునే అవకాశం ఉంటుంది. ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి చేరాలంటే ఉద్యోగులే వారధిగా ఉంటారని అన్నారు.

మొదటిపేజీ తరువాయి

# పశ్చిమాసియా ఉద్రిక్తతలు

భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ ఈ విషయాన్ని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో వెల్లడించారు. 'అధ్యక్షుడు ట్రంప్ ఇప్పుడే ప్రధాని మోదీతో మాట్లాడారు. హోర్ముజ్ జలసంధిని తెరిపించాల్సిన అవసరంతో పాటు పశ్చిమాసియాలో పరిస్థితిపై ఉభయులూ చర్చించారు' అని సెర్గియో గోర్ ఆ ప్రకటనలో తెలిపారు. రాన్ విద్యుత్ కేంద్రాలు, ఇంధన మౌలిక సదుపాయాలపై ఐదు రోజులపాటు దాడులు నిలిపివేస్తున్నట్టు ట్రంప్ సోమవారంనాడు సంచలన ప్రకటన చేశారు. రెండ్రోజులుగా ఇరాన్‌తో జరుపుతున్న చర్చలు ఫలప్రదంగా సాగుతుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. అయితే అమెరికాతో చర్చలను ఇరాన్ కొట్టివేసింది. ఈ నేపథ్యంలో ట్రంప్ ప్రధాని మోదీకి ఫోన్ చేసి మాట్లాడటం ప్రాధాన్యం సంతరించుకుంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో ఫోనులో సంభాషించినట్టు ప్రధానమంత్రి మోదీ ట్వీట్ చేశారు. పశ్చిమాసియాలో పరిస్థితులపై తమ మధ్య ఉపయోగకరమైన చర్చ జరిగిందన్నారు. వీలైనంత త్వరలో ఉద్రికతలు తొలగేందుకు, శాంతి పునరుద్ధరణకు భారత్ మద్దతు ఉంటుందని తాను స్పష్టం చేసినట్టు పేర్కొన్నారు. హోర్ముజ్ జలసంధి తెరవడం, రక్షణ కల్పించడం, అందరికీ అందుబాటులోకి తేవడం యావత్ ప్రపంచానికి అవసరమని పేర్కొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# త్వరలో 'సాదాబైనామా' పరిష్కారం

**హైదరాబాద్,మార్చి24నేషనలిస్ట్ వాయిస్**

రాష్ట్రంలో 2020 నుంచి పెండింగ్ లో ఉన్న సాదాబైనామా దరఖాస్తులను వీలైంనంత త్వరితగతిన పరిష్కరిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటించారు. శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇస్తూ, ఆనాటి బి.ఆర్.ఎస్. ప్రభుత్వం సాదబైనామాలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించిందని, కానీ 2020 ఆర్.ఓ.ఆర్. చట్టంలో పరిష్కారం మార్గం చూపించలేదన్నారు. భూ భారతి చట్టంలో ఈ సమస్యకు పరిష్కారం చూపించడం జరిగిందని, అయితే కొనుగోలుదారు అమ్మకందారు ఇద్దరి నుంచి అఫ్ఫిడవిట్ తీసుకోవాలన్న నిబంధనను పొందుపరచడంవల్ల క్షేత్రస్థాయిలో సమస్యలు ఎదురవుతున్నాయి. వీటిని దృష్టిలో పెట్టుకొని కొనుగోలుదారు నుంచి మాత్రమే అఫిడవిట్ తీసుకోవాలని నిర్ణయించామని, ఈ మేరకు జీ.ఓ. 76 ను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో 9 లక్షలకు పైగా దరఖాస్తును పెండింగ్ లో ఉన్నాయని, వీటన్నింటికీ పరిష్కారం లభించబోతుందని తెలిపారు.నక్షా లేని 413 గ్రామాలకు గాను 5 గ్రామాలల్లో ప్రయోగాత్మమకంగా రీ సర్వే నిర్వహించామని, ఇందులో ప్రతీ సర్వే నెంబర్ కు ఆధార్ నెంబర్ మాదిరిగానే భూధార్ కేటాయించడం జరిగిందని అన్నారు. త్వరలో హైదరాబాద్ మినహా 32 జిల్లాల్లో ప్రతీ జిల్లలో 70 గ్రామాల్లో భూ సర్వే నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు. దశల వారిగా భూ సర్వే నిర్వహించి భూధార్ ను ఇస్తామని, రాష్ట్రం లోని భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని చేలిపారు. ధరణి పోర్టల్ లోని లోసగులను ఆసరాగా చేసుకొని కొంత మంది మీ–సేవ నిర్వాహకులతో కలిసి 3.99 కోట్ల రూపాయల ప్రభుత్వ సొమ్మును కాజేశారని, దీనిపై ఉన్నత స్థాయి కమిటీతో విచారణ జరిపించామని తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

# రాష్ట్ర మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం

**హైదరాబాద్,మార్చి24నేషనలిస్ట్ వాయిస్**

హైదరాబాద్‌లోని ఎఫ్‌డీసీ బోర్డు రూమ్‌లో ఈ రోజు రాష్ట్ర మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం జరిగింది. ప్రెస్ అకాడమీ, ఎస్ఎంఏసీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి, సమాచారపౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్, ఎస్ఎంఏసీ కో–చైర్‌పర్సన్ సీహెచ్ ప్రియాంకతో కలిసి అక్రిడిటేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. అక్రిడిటేషన్ కోసం జర్నలిస్టులు సమర్పించిన దరఖాస్తులను కమిటీ సభ్యులు సమగ్రంగా పరిశీలించారు. జర్నలిస్టుల నుంచి అందిన ప్రతి దరఖాస్తును కమిటీ సభ్యులు క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులను మంజూరు చేశారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం అర్హులైన వారికి అక్రిడిటేషన్ కార్డులు జారీ చేస్తామని, అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు కార్డు మంజూరులో ఎలాంటి లోపం ఉండదని స్పష్టం చేశారు. అక్రిడిటేషన్ కమిటీ సమావేశాన్ని వచ్చే నెల మొదటివారంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇంకా దరఖాస్తు చేసుకోని అర్హులైన జర్నలిస్టులు ఆన్‌లైన్ ద్వారా తమ దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. జిల్లాల వారీగా కలెక్టర్లు పంపే 'జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ (డీఎంఏసీ)' ప్రతిపాదనలను కూడా పరిశీలించి ఆమోదం తెలుపుతుందని వెల్లడించారు. ఈ మేరకు జిల్లా స్థాయిలో అక్రిడిటేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్లను కోరారు. సమాచారపౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కిషోర్ బాబు, అదనపు డైరెక్టర్ డి.ఎస్. జగన్ పాటు ఇతర కమిటీ సభ్యులు సమావేశంలో పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# కోవిడ్ విషాదాలను మరచిన ప్రధాని మోడీ మండిపడ్డ విపక్ష నేత రాహుల్

**న్యూఢిల్లీ,మార్చి24నేషనలిస్ట్ వాయిస్**

పశ్చిమాసియా ఉద్రిక్తతలను గురించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పార్లమెంటులో మాట్లాడుతూ పరిస్థితి కోవిడ్ తరహాలా ఉందంటూ పేర్కొనడంపై లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. కోవిడ్ మహమ్మారి సమయంలో జరిగిన విషాదాల గురించి ఆయన మరిచిపాయారా? అని ప్రశ్నించారు. పార్లమెంటు వెలుపల మీడియాతో రాహుల్ మంగళవారంనాడు మాట్లాడారు. 'పార్లమెంటులో ఆయన నిన్న సందర్భోచితం కాని మాటలు మాట్లాడారు. కరోనా మహమ్మారితో ప్రస్తుత సందర్భాన్ని పోల్చారు. ఎల్పీజీ, పెట్రోల్ ధరల్లో ఇప్పుడే పెరుగుదల మొదలైంది. ఇంతలోనే పరిస్థితిని కరోనా మహమ్మారి రోజులతో ఆయన పోలుస్తున్నారు. కరోనా విరుచుకుపడిన సమయంలో జరిగిన విషాదాల గురించి ఆయన మరిచిపోయినట్టున్నారు' అని రాహుల్ అన్నారు. దేశ విదేశాంగ విధానంపై రాహుల్ విమర్శలు గుప్పిస్తూ, దేశ విదేశాంగ విధానం మోదీ వ్యక్తిగత విదేశాంగ విధానంగా మారిందని, అంతర్జాతీయంగా ఇదొక హాస్యాస్పద అంశంగా మారిందని అన్నారు. 'మోదీ రాజీపడితే మన విదేశాంగ విధానం కూడా రాజీపడినట్టే. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో మోదీ రాజీకొచ్చినట్టే కనిపిస్తోంది' అని వ్యాఖ్యానించారు. మధ్యఆసియాలో పరిణామాలపై ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న అఖిలపక్ష సమావేశంపై అడిగినప్పుడు, అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసినా సరిదిద్దుకోలేని నిర్మాణాత్మక తప్పిదం జరిగిందని అన్నారు. అమెరికా ఏది చెబితే అది మోదీ చేస్తారని, రైతులు, దేశ ప్రయోజనాల కోసం పనిచేయరని విమర్శించారు. కేరళలో తనకు ప్రోగ్రాం ఉన్నందున అఖిల పక్ష సమావేశానికి హాజరుకాకపోవచ్చని చెప్పారు.

# పారదర్శకమైన ఓటరు జాబితా కోసమే ఎస్.ఐ.ఆర్

### - రాజకీయ పార్టీలు సహకరించాలి

### - జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్, నేషనలిస్ట్ వాయిస్ మార్చి 24**

ఓటరు జాబితా పారదర్శకంగా ఉండాలనే ఉద్దేశంతోనే ప్రత్యేక సమగ్ర సవరణ(రా×=)ను ఎన్నికల సంఘం చేపట్టిందని, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇందుకు పూర్తిగా సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంలో బూత్ లెవెల్ అధికారులతో పాటు రాజకీయ పార్టీలు నియమించుకునే బి.ఎల్.ఎల పాత్ర కూడా కీలకమని అన్నారు. 1951 నుండి ఇప్పటివరకు 8 సార్లు ఎస్ఐఆర్ జరిగిందని చివరగా 2002 నుండి 2004 వరకు నిర్వహించారని తెలిపారు. ప్రత్యేక సమరణ ద్వారా జాబితాలో నిజమైన ఓటరు కచ్చితంగా ఉంటారని తెలిపారు. డూప్లికేట్ ఓటర్లతో పాటు మరణించిన, శాశ్వతంగా వలస వెళ్లిపోయిన, రెండు ఓట్లు ఉన్నవాళ్ల ఓట్లు మాత్రమే తొలగిస్తారని తెలిపారు. ఎవరూ అపోహకు గురి కావద్దని సూచించారు. రాజకీయ పార్టీలు బూత్ స్థాయి ఏజెంట్లను తప్పక నియమించుకోవాలని సూచించారు. ప్రత్యేక సమగ్ర సవరణ తరువాత ఓటు హక్కు రానివారు ఉంటే ఆక్షేపణ చేయవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, ఆర్డీఓ రమేష్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు బి.రమణారెడ్డి (బిజెపి), అబ్దుల్లా అసీం, సయ్యద్ బర్కత్ అలీ, సయ్యద్ (ఏఐఎంఐఎం), సాతినేని శ్రీనివాస్ (బిఆర్ఎస్), ఈ.రవీందర్ (టిడిపి), నాంపల్లి శ్రీనివాస్ (బిజెపి) ఎం.వాసుదేవరెడ్డి (సిపిఐ(ఎం)), రామిడి తిరుపతిరెడ్డి వి.నర్సింగం(ఐ.ఎన్.సి) పాల్గొన్నారు.




# కమిషన్ల కోసమే టెండర్ల నిలిపివేత

### - ఎన్నికల ముందు టెండర్లకు పిలిచిన 50 కోట్ల నిధుల పనులను వెంటనే ప్రారంభించాలి

### - రెండు నెలలు దాటిన పనులు ప్రారంభించరా? - సిపిఐ

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలో మున్సిపల్ ఎన్నికల ముందు రాష్ట్రప్రభుత్వం,పాలకవర్గం విలీన గ్రామాలలో అభివృద్ధి పనుల నిమిత్తం 50 కోట్ల రూపాయలనిధులను మంజూరు చేసిందని వాటి టెండర్లను కూడా పిలవగా ఆన్లైన్లో టెండర్లు వేశారని అప్పుడు వేసిన టెండర్లను ఇప్పటివరకు ఓపెన్ చేయకుండా మళ్లీ కొత్తగా టెండర్లు పిలవాలని దురుద్దేశంతో కొత్తగా ఏర్పడ్డ పాలకవర్గం ప్రయత్నించడం సిగ్గుచేటని ఇది పూర్తిగా కమిషన్ల కోసమే తప్ప ప్రజల కోసం కాదని సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి సహాయ కార్యదర్శులు న్యాలపట్ల రాజు, పైడిపల్లి రాజులు విమర్శించారు. ఈ సందర్భంగా లికసిరెడ్డి సురేందర్ రెడ్డి,న్యాలపట్ల రాజు, పైడిపల్లి రాజులి మాట్లాడుతూ గత నగరపాలక సంస్థకు అర్బన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ నిధులనుంచి 50 కోట్ల రూపాయలు మంజూరయని ఈ నిధులతో కొత్తగా విలీనమైన గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు ఇతర మౌలిక వసతులను కల్పించేందుకు ఉపయోగించాలని నగరపాలక సంస్థ పరిధిలో 87 అభివృద్ధి పనులను చేపట్టేందుకు గత సంవత్సరం సిడిఎంఏ పరిపాలన అనుమతి ఇచ్చిందని 87 పనుల్లో 25 పనులకు కాంట్రాక్టర్ బిడ్ దాఖలు చేయలేదని మిగిలిన 62 పనుల్లో కొన్ని పనులకు సింగిల్ టెండర్లు దాఖలు ఎలా అయ్యాయని నిబంధనల మేరకు వచ్చిన టెండర్లకు ఖరారు చేసి ఎల్ఓఏ ఇచ్చి పనులు ప్రారంభించాలని మిగిలిన పనులకు




టెండర్లు నిర్వహించాల్సి ఉంటుందని కానీ నూతనంగా ఏర్పడ్డ పాలకవర్గం మళ్లీ టెండర్లను నూతనంగా పిలవాలని చూస్తుందని ఇది దుర్మార్గమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవైపు నీతివంతమైన పాలన అందజేస్తామని గొప్పలు చెప్పినటువంటి కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆదర్శ పాలన అందిస్తామని చెప్తుంటే మున్సిపల్ పాలకవర్గం మాత్రం కమిషన్ల కోసం కక్కృతిపడి పిలిచిన టెండర్లను రద్దుచేసి తిరిగి టెండర్ ప్రక్రియను పిలవాలని ఆలోచించడం సిగ్గుచేటన్నారు. కమిషన్ల కోసం నగర అభివృద్ధిని కుంటి పడేయడం బాధాకరం. నగరపాలక సంస్థలొ రాజకీయ జోక్యంతో పనులు ఎక్కడికక్కడ ఆగిపోయాయని విలీన డివిజన్లలో అనేక సమస్యలు ఉన్నందున అధికారులు ఈ విషయంలో త్వరగా నిర్ణయం తీసుకుని పనులు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని కసిరెడ్డి సురేందర్ రెడ్డి న్యాలపట్ల రాజు పైడిపల్లి రాజులు హెచ్చరించారు.

# క్రైస్తవంలోకి మారితే ఎస్సీ హోదా రద్దు

# సుప్రీంకోర్టు సంచలన తీర్పు

**నేషనలిస్ట్ వాయిస్ (మార్చ్ 24)**

షెడ్యూల్డ్ కులానికి చెందిన వ్యక్తి క్రైస్తవ మతంలోకి మారిన తర్వాత కూడా ఎస్సీ హోదాను కొనసాగించలేరని కోర్టు స్పష్టం చేసింది. జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా , జస్టిస్ ఎన్.వి. అంజారియాలతో కూడిన బెంచ్ ఈ మేరకు మంగళవారం సంచలన తీర్పునిచ్చింది. హిందూ, సిక్కు లేదా బౌద్ధ మతాలను అనుసరించే వారు మాత్రమే ఎస్సీ హోదాకు అర్హులని రాజ్యాంగ నిబంధనలు చెబుతున్నాయని ధర్మాసనం గుర్తు చేసింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన ఒక ఉత్తర్వును సమర్థిస్తూ సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ కీలక తీర్పును వెలువరించింది.క్రైస్తవంలోకి మారినందున ఎస్సీ, ఎస్టీ రక్షణ కావాలని పాస్టర్ పిటిషన్ ఈ కేసు చింతడ ఆనంద్ అనే పాస్టర్‌కు సంబంధించింది. తాను క్రైస్తవ మతంలోకి మారి, గత పదేళ్లుగా పాస్టర్‌గా సేవలు అందిస్తున్నప్పటికీ, తనపై జరిగిన దాడి విషయంలో ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద రక్షణ కల్పించాలని ఆయన కోరారు. అయితే, ఆయన బహిరంగంగా క్రైస్తవ మతాన్ని ఆచరిస్తున్నారని, ప్రార్థనలు నిర్వహిస్తున్నారని ఆధారాలతో నిరూపితమైంది. దీంతో, ఆయనపై జరిగిన దాడికి సంబంధించి ఎస్సీ, ఎస్టీ చట్టం వర్తించదని ఏపీ హైకోర్టు గతంలో తీర్పు ఇచ్చింది. ఈ తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది.

### రాజ్యాంగ నిబంధనల వివరణ

రాజ్యాంగంలోని షెడ్యూల్డ్ కులాల ఉత్తర్వు ప్రకారం.. హిందూ, సిక్కు లేదా బౌద్ధ మతం కాకుండా ఇతర మతాలకు మారిన వ్యక్తి షెడ్యూల్డ్ కుల సభ్యునిగా పరిగణించరు. ఒక వ్యక్తి క్రైస్తవ లేదా ఇస్లాం మతంలోకి మారినప్పుడు, సదరు మతాల్లో కుల వివక్ష లేదని భావిస్తారు కాబట్టి, వారు ఎస్సీ హోదాను కోల్పోతారని ధర్మాసనం వివరించింది. కేవలం ఎస్సీ సర్టిఫికేట్ కలిగి ఉన్నంత మాత్రాన, ఆచరణలో వేరే మతాన్ని అనుసరిస్తుంటే ఆ హోదా చెల్లదని కోర్టు తేల్చి చెప్పింది.ఈ తీర్పు వల్ల కలిగే ప్రధాన ప్రభావం ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టంపై ఉంటుంది. ఒక వ్యక్తి క్రైస్తవ మతంలోకి మారినట్లు నిర్ధారణ అయితే, ఆ వ్యక్తిపై జరిగే దాడులు లేదా అవమానాల విషయంలో అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేయడం సాధ్యపడదని కోర్టు స్పష్టం చేసింది. నిందితులు తమపై ఉన్న ఎస్సీ చట్టం



కేసులను కొట్టివేయాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన సందర్భంగా కోర్టు ఈ అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించింది. మత మార్పిడి చేసుకున్న తర్వాత సదరు వ్యక్తి తిరిగి తన స్వమతంలోకి మారినట్లు ఆధారాలు ఉంటే తప్ప, ఎస్సీ హోదా పునరుద్ధరించకూడదని ధర్మాసనం పేర్కొంది.

### ఈ తీర్పుతో సంచలన మార్పులు

ఈ తీర్పు దేశవ్యాప్తంగా మత మార్పిడి చేసుకున్న దళితుల రిజర్వేషన్లు , ఇతర చట్టపరమైన రక్షణలపై చర్చకు దారితీసే అవకాశం ఉంది. న్యాయపరంగా ఇది ఒక కీలకమైన మైలురాయిగా నిలవనుంది. మత మార్పిడి చేసుకున్న ఎంతో మందిఇప్పటికీ ఎస్సీ రిజర్వేషన్లు పొందుతున్నారు. ఎస్సీ , ఎస్టీ చట్టం కింద రక్షణ పొందుతున్నారు.

# గ్యాస్ సరఫరాలో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### - గృహ వినియోగదారులకు ఇబ్బందులు రావొద్దు

### - జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా - గ్యాస్ గోదాంలో తనిఖీలు

**కరీంనగర్, నేషనలిస్ట్ వాయిస్ మార్చి 24**

ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి గ్యాస్ సరఫరా చేయాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. సీతారాంపూర్ లోని నిర్మల భారత్ గ్యాస్ ఏజెన్సీ గోదాములో మంగళవారం ఆకస్మిక చేశారు. గృహ వినియోగదారుల, వాణిజ్య పరమైన సిలిండర్ల బుకింగ్, స్టాక్ నిల్వలు, రోజు వారీ సరఫరా తదితర వివరాలు ఆరా తీశారు. రిజిస్టర్లు తనిఖీ చేశారు. ఆస్పత్రులకు సరఫరా అవుతున్న సిలిండర్లు, వాణిజ్యప్రమైన, గృహ అవసరాల సిలిండర్ల సరఫరా వివరాలు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డీలర్లు ప్రభుత్వ నిబంధనల ప్రకారం గ్యాస్ సరఫరా చేయాలని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘించినా, అక్రమాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గృహ వినియోగదారులకు సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు. స్టాక్ నిలువలు, బుకింగ్ సంఖ్య తదితర వివరాలను ఎప్పటికప్పుడు పౌరసరఫరాల శాఖ కార్యాలయానికి తెలియజేయాలని డీలర్లకు సూచించారు. కలెక్టర్ వెంట అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్, జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగరావు ఉన్నారు.




# డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష మరియు జరిమానా

**చిట్యాల, మార్చి 24, నేషనలిస్ట్ వాయిస్ న్యూస్**



చిట్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన వ్యక్తికి గౌరవనీయ జయశంకర్ భూపాలపల్లి ప్రిన్సిపల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ జడ్జి దిలీప్ నాయక్ రెండు రోజుల సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది.కనపర్తి గ్రామానికి చెందిన మునిగాల రమేష్ . ఇతను చిట్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడ్డాడు. బ్రీత్ అనలైజర్ పరీక్షలో ఇతని ఆల్కహాల్ రీడింగ్ 550 ఎస్త్ర/100ఎశ్రీ గా నమోదైంది, ఇది అనుమతించబడిన నిందితుడిని కోర్టులో హాజరుపరచగా, మోటార్ వాహనాల చట్టం సెక్షన్ 185(ఎ), 130/177 కింద నేరం నిరూపితమైంది. 02 రోజుల సాధారణ జైలు శిక్ష రూ. 2,100/- నగదు జరిమానా విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రాణాపాయం ఉంటుందని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సతీష్ హెచ్చరించారు.

# పాఠశాలలను సందర్శించిన ఎంఈఓ

**గంపలగూడెం, నేషనలిస్ట్ వాయిస్**

విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డింపు విషయములో పలు జాగ్రత్తలు తీసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి పివిడిఎల్ నరసింహారావు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. మంగళవారం నాడు గంపలగూడెం ఎంపీపీ, మెయిన్ పాఠశాలలను ఎంఈఓ పివిడి ఎల్ నరసింహారావు సందర్శించారు. ఈ సందర్భంగా ఎంఈఓ ప్రధానోపాధ్యాయ, ఉపాధ్యాయ లను ఉద్దేశించి మాట్లాడుతూ పాఠశాలలలో జి- ఎఫ్ ఎల్ ఎన్ ఎండ్ లైన్ టెస్ట్ కు విద్యార్థులను సిద్ధపరచాలని, విద్యాంజలి ఫ్రోగ్రాము లో భాగంగా పాఠశాలల మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం దాతలను ప్రోత్సాహపరచాలని ఉపాధ్యాయ, అధ్యాపకులకు సూచించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సి ఆర్ పి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి - యుటిఎఫ్ నాయకులు

**గంపలగూడెం, నేషనలిస్ట్ వాయిస్**

ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం పోరాడుదాం, పోరాటాల ద్వారానే మన హక్కులు సాధించుకోగలుగుతాం అని ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నాయకులు అన్నారు. ఉపాధ్యాయులు తమ డిమాండ్ల సాధన కోసం యుటిఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు"రణభేరి 3.0" దీక్షలో భాగంగా తిరువూరు తాలూకా ఆఫీస్ దగ్గర ఉపాధ్యాయులు నిరాహార దీక్ష చేశారు.12వ పిఆర్సి వెంటనే ప్రకటించాలని, పెండింగు లో ఉన్న డిఏ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, మెమో 57ను అమలు చేయాలని, హెల్త్ స్కీము మరియు ఇతర ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని గంపలగూడెం మండల యుటిఎఫ్ అధ్యక్షులు కే మురళి, ప్రధాన కార్యదర్శి జి కోటేశ్వరరావు సంబంధిత ప్రభుత్వ అధికారులను కోరారు. నిరాహార దీక్ష, ధర్నా అనంతరం యుటిఎఫ్ నాయకులు తిరువూరు తహసిల్దార్ ఆఫీస్ లో డిప్యూటీ తహసిల్దార్ కు తమ కోరికల వినతి పత్రాన్ని సమర్పించారు.




# మారక ద్రవ్యాల బారిన పడి యువత చెడిపోకుండా, దానివల్ల జరిగే నష్టాలు తెలియజేసిన సర్పంచ్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 24**

మంగళవారం ముచ్చర్ల గ్రామ సర్పంచ్ జాటోత్ జాయ్ లూసి 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా ముచ్చర్ల- జాస్తి పల్లి హై స్కూల్ నందు మాదకద్రవ్యాల నియంత్రణ దినోత్సవం సందర్భంగా ప్రోగ్రాం ఇట్టి కార్యక్రమంలో మారక ద్రవ్యాల బారిన పడి యువత చెడిపోకుండా, దానివల్ల జరిగే నష్టాలు గురించి ఇట్టి కార్యక్రమానికి హైదరాబాద్ నుండి తెలంగాణ ప్రభుత్వ నార్కోటిక్ యాంటీ బ్యూరో డీఎస్పీ సిబ్బందితో హాజరై యువత చెడిపోవొద్దని ప్రసంగించినారు, ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ ఎస్సై , కామేపల్లి ఎస్ఐ, ఏఎస్ఐ, కామేపల్లి ఎమ్మార్వో, ఎంఈఓ, ముచ్చర్ల జాస్తి పల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న హెల్త్ సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది, హై స్కూల్ స్టాఫ్ మరియు యువకులు, ముచ్చర్ల ఇన్చార్జి సెక్రెటరీ సిహెచ్ లావణ్య ,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# కోటిలింగాలను,రామగిరి ఖిల్లాను పర్యాటక కేంద్రంగా గుర్తించాలి

## ఎంపీ గడ్డం వంశీకృష్ణ

**వెల్గటూర్ మార్చి24 (నేషనలిస్ట్ వాయిస్)**



శాతవాహనుల తొలి రాజధాని, ప్రముఖ పుణ్యక్షేత్రం కోటిలింగాల ఆలయాన్ని పర్యాటక కేంద్రంగా గుర్తించాలని ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని మంగళవారం ఢిల్లీ పార్లమెంట్లో జరిగిన సమావేశాల్లో పెద్దపల్లి ఎంపీ గళం విప్పారు.కోటిలింగాల కు ఎంతో ఘన చరిత్ర ఉందని చరిత్రను గుర్తించి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తే ధర్మపురి ప్రాంత ప్రజలకు న్యాయం జరగడమే కాక ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. కోటిలింగాల చరిత్ర భావితరాలకు తెలియజేసేలా ప్రణాళికలు రూపొందించాలని. అలాగే పెద్దపల్లి జిల్లా లో రాముడు నడయాడిన నెల రామగిరి ఖిల్లాను పర్యాటక కేంద్రంగా గుర్తించాలని కోరారు. అద్భుత కల సంపదకు నిలయమై,చారిత్రక కట్టడాలు వనమూలికల ఔషధ క్షేత్రంగా విభిన్న జాతుల వృక్షాలతో ప్రకృతి ప్రేమికుల్ని ఆకట్టుకునే రామగిరి ఖిల్లాను పర్యాటక కేంద్రంగా గుర్తించి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు.ఈ ప్రాంతాలను ఎన్ని సార్లు టూరిస్ట్ హబ్ గా గుర్తించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన పట్టించుకోవడంలేదని తెలంగాణపై వివేక్ష చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ఈ ప్రాంతాలను టూరిస్ట్ హబ్ గా గుర్తించాలని కోరారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధమని స్పష్టం చేశారు.

# అశ్వాపురం మండలంలో నిబంధనలకు విరుద్ధంగా ఇటుక బట్టీలు

**పట్టించుకునే వారే లేరా...?**

**సామాజిక సేవకులు కర్నె బాబురావు**

**తహసీల్దార్, ఫారెస్ట్ డివిజనల్ అధికారికీ పిర్యాదు..**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 24.**



అశ్వాపురం మండలంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇటుక బట్టీలు ఏర్పాటు చేసిన అధికారులు పట్టించుకోక పోవడంపై అనేక అనుమానాలు ఉన్నాయని,సామాజిక సేవకులు కర్నె బాబురావు అన్నారు. మంగళవారం పలు గ్రామాల పరిధిలో కొంతకాలంగా నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా కొనసాగుతున్నా బట్టీలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ, తహసీల్దార్ మణిధర్,ఫారెస్ట్ డివిజనల్ అధికారికీ మసూద్, మండల పంచాయతీ అధికారి, విద్యుత్ శాఖ ఏఈ కీ పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాబురావు విలేకరులతో మాట్లాడుతూ,తుమ్మలచెరువు సమీప గ్రామాలలో కొన్నేళ్లుగా పెద్దఎత్తున ఇటుకబట్టీలు నిబంధనలకు విరుద్ధంగా యథేచ్ఛగ కొనసాగుతున్నాయన్నారు . ఇటుకబట్టీల ఏర్పాటుకు పలుశాఖల అధికారుల నుంచి అనుమతులు తీసుకోవాల్సి ఉన్నా అవేమీ పట్టించుకోవడంలేదన్నారు. సంబంధిత అధికారులు కుమ్ముక్కవడం తో ఈ దందా మూడు పూవులు ఆరు కాయలుగా కొనసాగుతున్నదని ఆరోపించారు.ఇటుక బట్టీలకు ఉపయోగించి కలప, మట్టి కోసం బట్టీల నిర్వాహకులు నిబంధనలను తుంగలో తొక్కుతున్నారని,బట్టీలలో ఇతర రాష్ట్రాల నుంచి కార్మికులను తీసుకువచ్చి వెట్టిచాకిరి చేయించుకుంటుంటు కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకపోగా, బట్టీల వద్దే అరకొర సౌకర్యాల మధ్య జీవనం సాగిస్తున్నా పట్టించుకునే నాథుడు కరువయ్యాడన్నారు. అంతేకాకుండా సమీప అడవుల నుండి వందల కొద్ది చెట్లను నరికివేసి ఇటుక బట్టీలకు తరలిస్తున్నారని ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయన్నారు. పట్టించు కోవాల్సిన ఫారెస్ట్ అధికారులు కనీసం బట్టీల వైపు చూడటం లేదన్నారు. కొన్ని బట్టీలు ప్రభుత్వ, అటవీ భూముల్లో కూడా నిర్వహిస్తున్నారని, అసైన్మెంట్ పట్టాల పేరుతో రైతుబంధును కూడా దిగమింగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం బోరు ఉండి వ్యవసాయం చేసుకునే రైతులకు మాత్రమే ప్రభుత్వం ఉచిత కరెంట్ ను 24 గంటల పాటు అందిస్తోందని, ఇటుక బట్టీలకు కావాల్సిన బోరు నీటికి ఉచిత కరెంట్ మీటర్ ఉండడంతో వేలాది యూనిట్లు కరెంట్ వాడుతూ ప్రభుత్వంకు గండి కొడుతున్నారన్నారు. పేదల ఇళ్లలో ఒక్క రోజు బిల్లు కట్టకపోతే కరెంట్ కట్ చేసే విద్యుత్ అధికారులు ఇటుక బట్టీలలో నిత్యం ప్రతి రోజు కరెంట్‌ను వేలాది యూనిట్లను వాడుతున్నా కంటికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. కరెంట్ లోకల్ లైన్‌మెన్లకు నెల మామూళ్లు ఉండడంతోనే వాటి జోలికి వెళ్లడం లేదని సర్వత్రా ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయన్నారు. క్షేత్ర స్థాయిలో జరుగుతున్న అక్రమాలు, అవినీతిని అరికట్టాల్సిన అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని,రాజకీయ ఒత్తిళ్లు, మామూళ్లు , ఇతరత్రా వ్యవహా రాలతో క్షేత్ర స్థాయిలో ఎలా ఉంటున్నా తమకేమి సంబందం లేదనే తరహాలో వ్యవహరించడం తగదన్నారు.అటవీశాఖ అధికారులు గతంలో నోటీసులు ఇచ్చినట్లు చెబుతున్నా ఇప్పటివరకు చర్యలు లేకపోవడం ఏమిటని,ఏజెన్సీలో వాల్టా చట్టానికి కొందరు తూట్లు పొడుస్తున్నా రెవెన్యూ అధికారులు పట్టనట్టు వ్యవహరిస్తున్నారని, పచ్చని చెట్లపై గొడలి వేటు పడుతున్నా ఫారెస్ట్ అధికారులకు ఏమి కనిపించడం లేదన్నారు. కొందరు మండల అధికారులు నిబంధనలు తుంగలో తొక్కుతూ ఇటుక వ్యాపారులకు సహకరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని బాబురావు అనుమానం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పొల్యూషన్ బోర్డ్, జిల్లా కలెక్టర్,తాహాసిల్దార్, ఇతర అధి కారులు నిబంధనలకు విరుద్ధంగా వెలిసి న ఇటుక బట్టీలపై నిఘా పెట్టి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కార్మికులను తీసుకువచ్చి వెట్టిచాకిరి చేయించుకుంటున్న వారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకుని, సదరు కార్మికులకు సరైన న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

# జర్నలిస్టుల సహకారం తోనే సమాజ అభివృద్ధి సాధ్యం

**జన్నారం 24 మార్చి( నేషనలిస్ట్ వాయిస్ )**

సమాజ అభివృద్ధికి జర్నలిస్టుల సహకారం ఎంతో అవసరమని జన్నారం మండలం సర్పంచ్ ల ఫోరం బీ ఆర్ ఎస్ మండల అధ్యక్షులు పేరం శ్రీనివాస్ అన్నారు. మంగళవారం జన్నారం ప్రెస్ భవన్ లో ఇటీవల ఎన్నికైన నూతన ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులను ఆయన సర్పంచుల ఫోరం ఆధ్వర్యంలో మంగళవారం శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎగా న్నికైన గాజుల లింగన్న గౌడ్, ప్రధాన కార్యదర్శి జాడి వెంకట్, కోశాధికారి శీల చంద్ర శేఖర్ లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఫోరం అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి స్థానిక ప్రజా ప్రతినిధులతో పాటు జర్నలిస్టు సహకారం ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులఫోరం మండల ప్రధాన కార్యదర్శి, కిష్టాపూర్ సర్పంచ్ వాసాల నరేష్, ఉపాధ్యక్షులు సుతారి సుమలత ,రోటిగూడ గ్రామ సర్పంచ్ జిల్లా పెల్లి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక లో నిర్లక్ష్యం వద్దు

## - రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

**ఇబ్రహీంపట్నం, 24 మర్చి నేషనలిస్ట్ వాయిస్**



రంగారెడ్డి జిల్లా, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని బాధ్యతాయుతంగా చేపట్టాలని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్లు చంద్రా రెడ్డి, శ్రీనివాస్ లతో కలిసి ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పై జిల్లా అధికారులు, ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 10 థీముల తో చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని, మున్సిపాలిటీల, గ్రామ పంచాయతీల వారీగా పారిశుధ్యం పనులు, విద్యుత్ కు సంబంధించిన మరమ్మత్తులు, భవనాల మరమ్మత్తులు, పెయింటింగ్ వంటి పనులు పూర్తి చేయాలని, కార్యాలయాల పరిశుభ్రత, ఫైళ్ళ క్లియరెన్స్ పూర్తి చేయాలని, ఏ ఒక్క శాఖలో కూడా ఒక్క ఫైల్ కూడా పెండింగ్లో ఉండకుండా పరిష్కరించాలని సూచించారు. మంజూరైన పనులను వెంటనే గ్రౌండింగ్ చేయాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలతోపాటు వాటి పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉండేలా చూడాలని తెలిపారు. జనన మరణ ధృవీకరణ పత్రాల జారీ, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఫైల్ లు క్లియర్ చేయాలని అన్నారు. 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్లక్ష్య వైఖరితో కాకుండా బాధ్యతతో ప్రతి ఒక్కరూ తమకు నిర్దేశించిన పనులను పూర్తి చేయాలని, నిర్లక్ష్యంగా పని చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని జిల్లాలో సమార్ధవంతగా నిర్వహించి విజయవంతగా పూర్తి చేసేలా ప్రతి ఒక్కరూ పని చేయాలని తెలిపారు. ప్రతి శాఖ ఈ–ఆఫీస్ నిర్వహణ చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం వేసవి కాలం అయినందున జిల్లాలో ఏ ఒక్క చోట కూడా త్రాగునీటికి ఇబ్బందులు రాకుండా చూడాలని, అవసరమైన మరమ్మత్తులు చేపట్టాలని, పైపు లీకేజులు లేకుండా చూడాలని, ఎక్కడ నీటి సరఫరాకు ఆటంకాలు ఏర్పడకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని, అవసరమైన చోట బోరు మోటార్లు, హ్యాండ్ పంపులు, ఇతర తాగునీటి వనరులకు మరమ్మతు పనులు జరిపించాలని అన్నారు. జిల్లా స్థాయి అధికారులు మారుమూల ప్రాంతాలను సైతం సందర్శిస్తూ నీటి సరఫరా తీరుతెన్నుల గురించి ద్వారా క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితిని తెలుసుకోవాలని సూచించారు. ప్రస్తుత వేసవి సీజన్ దృష్ట్యా మున్సిపల్ కమిషనర్లు, మిషన్ భగీరథ, ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులు, ఎంపిడిఓలు సమన్వయంతో, సమిష్టిగా పని చేయాలని అన్నారు. నీటి కొరత ఏర్పడకుండా చేపడుతున్న చర్యలు ప్రజలకు తెలిసేలా చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.చంద్రా రెడ్డి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కె.శ్రీనివాస్, డీఆర్ఓ సంగీతం, జడ్పీ సి ఈ ఓ కృష్ణారెడ్డి, డిపిఓ సురేశ్ మోహన్, సిపిఓ సౌమ్య, పిడి డీఆర్డీఏ శ్రీలత, వ్యవసాయ శాఖ అధికారి ఉషా, పౌరసరఫరాల శాఖ అధికారి వనజాత, పౌరసరఫరాల శాఖ మేనేజర్ హరీష్, మిషన్ భగీరథ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, సంక్షేమ శాఖ అధికారులు రామరావు, నవీన్ కుమార్ రెడ్డి, కేషరామ్, కె.రామవేశ్వరి దేవి, పద్మావతి, ఆర్డీఓలు, తహశీల్దార్లు, ఎంపిడిఒలు, ఎంపిఒలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న పట్టించుకోని అధికారులు

## - ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు

## ముత్యాల మహేందర్ ఆరోపణ

**ఇబ్రహీంపట్నం, 24 మార్చి నేషనలిస్ట్ వాయిస్**

రంగారెడ్డి జిల్లా, ప్రభుత్వ ఆదాయాన్ని లూటీ చేస్తున్న మున్సిపల్ అధికారులు అని ముత్యాల మహేందర్ ఆరోపించారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో జి ప్లస్ 2 పర్మిషన్ ఉండగా జి ప్లస్ 5, 6 కట్టడాలు ఎలా జరుగుతున్నాయని. పర్మిషన్ లేని కట్టడాలను వెంటనే నిర్మూలించాలని వాటి ద్వారా ప్రభుత్వ ఆదాయాన్ని లూటీ చేయడమే తప్ప ఎలాంటి ఉపయోగం లేదని అక్రమ కట్టడాలపై మున్సిపాలిటీలో పలుమార్లు ఫిర్యాదు చేసిన మున్సిపల్ కమిషనర్ ఎలాంటి చర్యలు తీసుకోకుండా మౌనం పాటించడం వెనుక వారి సొంత జోబులు నింపుకోవడమేనని అన్నారు. పర్మిషన్ లేని కట్టడాలను తక్షణమే నిర్మూలించి ప్రభుత్వ ఆదాయాన్ని కాపాడాలని ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ అభివృద్ధికి పాటుపడాలని బిజెపి అధ్యక్షులు ముత్యాల మహేందర్ తెలిపారు.



# పశువులకు గాలికుంటు నివారణ ఉచిత టీకాలు

**వెల్గటూర్ మార్చి24(నేషనలిస్ట్ వాయిస్)**

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని కిషన్ రావుపేట గ్రామంలో 48 ఆవులు, ఎడ్లు 111 గేదెలకు ఉచితంగా గాలికుంటు నివారణ టీకాలను వేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బోనగిరి నరేష్,కిషన్ రావుపేట గ్రామ సర్పంచ్ కుమ్మరి సునీత వెంకటేష్,ఉపసర్పంచ్ అలుగునూరి సతీష్, కోటిలింగాల టెంపుల్ చైర్మన్ పుదారి రమేష్ మరియు రైతులు మల్లయ్య అలాగే పశు వైద్య సిబ్బంది డాక్టర్.పి శ్రీప్రియ,సంధ్య,నా.నాగరాజు,నారాయణ,నా.రాంకుమార్,చంద్రయ్య,కుమారస్వామి,లక్ష్మీ, అంజి పాల్గొన్నారు.



# జన్నారంలో ఏడుగురు పేకాట రాయల అరెస్ట్

**జన్నారం 24 మార్చి (నేషనలిస్ట్ వాయిస్)**

జన్నారం మండల కేంద్రంలోని జ్యోతి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో సోమవారం రాత్రి 9 గంటల 30 నిమిషాల సమయంలో పేకాట ఆడుతున్న స్థావరంపై రామగుండం సిపి ఆదేశాలతో లక్సెట్టిపేట సీఐ ణమూర్తి ఆధ్వర్యంలో దాడి చేసి ఏడుగురు పేకాట రాయల అరెస్టు చేశారు. మీ దాడిలో 30,270/- రూపాయలు స్వాధీన పరచుకోగా 52 పేకాట ముక్కలు, 15 కుర్చీలు రెండు టేబుల్లు 6సెల్ ఫోన్ లను స్వాధీనపరచుకున్నట్లు సిఐ రమణమూర్తి వివరించారు.



# 10 సంవత్సరాల తర్వాత మారుమూల గిరిజన ప్రాంతమైన పొగిళ్లను సందర్శించిన జిల్లా కలెక్టర్

**చందంపేట మండలం, పొగిళ్ల, కంబాలపల్లి భూ సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు**

**ఏప్రిల్ 15 నుండి పొగిళ్ల భూముల సర్వేకు ప్రత్యేక సర్వే బృందాల ఏర్పాటు జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్.**

నల్గొండ జిల్లా చందంపేట మండలం,పొగిళ్ల ,కంబాలపల్లిలలో ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు.మంగళవారం ఆయన దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి,జిల్లా అధికారులతో కలిసి పొగిళ్ల, కంబాలపల్లి గ్రామాలను సందర్శించారు.ముందుగా గ్రామంలో పర్యటించి ఇందిరమ్మ ఇండ్లు , గ్రామ సమస్యలను గ్రామస్తుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక పాఠశాల ను తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడారు. వంటగదిని,పాఠశాలలో సౌకర్యాలు,మధ్యాహ్న భోజనం,తదితర వివరాలను పరిశీలించడమే కాకుండా, తనిఖీ చేశారు. అసంపూర్తిగా ఉన్న పాఠశాల తరగతిగదితోపాటు, తాగునీరు,కిచెన్ ఇతర పనులన్నింటిని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీతో తీర్మానం చేయించి అంచనాలు పంపించి పనులు చేపట్టి పూర్తి చేయించాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు.ఎలా చదువుతున్నారని విద్యార్థులను ప్రశ్నించడమే కాకుండా,యూనిఫామ్ వేసుకోవాలని చెప్పి విద్యార్థులతో తెలుగు శతకాలు,పద్యాలు చదివించారు.విద్యార్థులు మధ్యలో బడిమాని వేయకుండా చూడాలని, ఉపాధ్యాయులు రెగ్యులర్ గా పాఠశాలకు వచ్చేలా చూడాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు.

అనంతరం పాఠశాల ఆవరణలో గ్రామస్థులతో మాట్లాడారు.గ్రామంలో ఉన్న భూ సమస్యల విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా,గ్రామస్తులతో కలెక్టర్ మాట్లాడుతూ పొగిళ్ల గ్రామంలో సర్వేనెంబర్ 2 లో సుమారు1056 ఎకరాలు ఉందని,గతంలో డిఫామ్ పట్టాలు ఇవ్వడం జరిగిందని, 2023 లో ఎల్ ఆర్ యు పి అమలు సందర్భంగా కొంతమంది రైతుల భూములకు పట్టాలు రాలేదని, కొంతమంది రైతులకు ఎక్కువ భూమి రికార్డు కావడం, కొంతమందికి రికార్డు కాకపోవడం జరిగాయని,ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకురాగా,కంబాలపల్లి లో ఇదే విషయమై మోకా సర్వే నిర్వహించడం జరుగుతున్నదని,అక్కడ సర్వే పూర్తయిన తర్వాత ఏప్రిల్ 15 నుండి పొగిళ్లలో భూముల సర్వే తో పాటు, మోక సర్వే నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులు సర్వేకు సహకరించాలని,ప్రస్తుతం ఉన్న పట్టాలు,రికార్డుల ఆధారంగా సర్వే నిర్వహించి, మోకాపై ఉన్న రైతుల జాబితాను గ్రామం పంచాయతీ నోటీస్ బోర్డులో ప్రదర్శించి అభ్యంతరాలు స్వీకరించిన అనంతరం, వాటిని పరిష్కరించి,పూర్తి విచారణ నిర్వహించి భూ భారతి ద్వారా అర్హులైన రైతులకు పట్టాలు ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకోగా కంబాలపల్లి నుండి పొగిళ్ల వరకు ఆర్ అండ్ బి రహదారి మరమ్మతులు చేయించాలని,సబ్ స్టేషన్ మంజూరు అయిందని వెంటనే పనులు మొదలుపెట్టాలని,గ్రామ సమాఖ్య భవనం మంజూరు కాగా,వివాదాల కారణంగా నిలిచిపోయిందని, అలాగే పట్టాలతో పాటు, ఫారెస్ట్ భూములకు సంబంధించిన సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలో మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకుగాను ప్రభుత్వం అమలు చేసే పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని, సెరికల్చర్,టెంట్ హౌస్, కిరాణా తదితర చిన్న చిన్న వ్యాపారులు నిర్వహించుకునేందుకు ప్రభుత్వము బ్యాంకు ద్వారా రుణం మంజూరు చేస్తుందని, అంతేకాక శిక్షణ ఇస్తామని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. తక్షణమే గ్రామ సమాఖ్య భవన నిర్మాణాన్ని చేపట్టాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆ తర్వాత జిల్లా కలెక్టర్ అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థుల హాజరు రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్ను పరిశీలించారు. పిల్లలతో అంగన్వాడి కేంద్రం ద్వారా ఇస్తున్న పౌష్టికాహారం గురించి అడిగి తెలుసుకున్నారు.అంగన్వాడి టీచర్ తో విద్యార్థులకు బోధించే కథలు, ఆట,పాటలు,అన్నింటిని అడగడమే కాకుండా పిల్లల కు పెట్టే భోజనాన్ని పరిశీలించారు. అంగన్వాడి కేంద్రానికి ప్రభుత్వం ద్వారా ఉచితంగా విద్యుత్తు ఇస్తున్నందున తక్షణమే ఫ్యాను, లైట్లు ఏర్పాటు చేయాలని జిల్లా సంక్షేమ అధికారిని ఆదేశించారు.ఆ తర్వాత పల్లె దవఖానాను సందర్శించి ప్రజలకు అందిస్తున్న వైద్య సౌకర్యాలపై ఆరా తీశారు.మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ రెగ్యులర్గా పల్లె దవఖానను సందర్శించాలని ఆదేశించారు. ప్రస్తుతం నర్సు వైద్య సేవలు అందిస్తున్నదని, రోగం తీవ్రతను బట్టి ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రం, లేదా ఆస్పత్రికి పంపించాలని ఆదేశించారు. గ్రామంలో పరిశుభ్రత ఉండేలా చర్యలు చేపట్టాలని సర్పంచ్ జటావత్ జయేందర్ ను,



కార్యదర్శి రవిని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఇదే మండలం, కంబాలపల్లి సర్పంచ్ గోవిందు నివసిస్తున్న రేకుల వలయం తండాను సందర్శించి అక్కడ పాఠశాలలో ఉపాధ్యాయుడు రావడం లేదని తెలుసుకొని తక్షణమే ఉపాధ్యాయుడిని ఏర్పాటు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు.అనంతరం కంబాలపల్లి రైతు వేదికలో రైతులు, గ్రామస్తులతో మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలను తెలియజేయాలని కోరగా సర్వేనెంబర్ 50, 37, ఉన్న భూ సమస్యలను పరిష్కరించాలని, గడచిన పది సంవత్సరాల నుండి తమ భూములకు పట్టాలు లేవని,కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. గువ్వలకుంట లో టీచర్ను నియమించాలని, తాగునీటి సమస్య తీర్చాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. ఇందుకు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూములు సాగు చేసుకుంటున్న రైతులకు పట్టా పాస్ బుక్కులు జారీ చేసేందుకు కంబాలపల్లి లో సర్వే నంబర్ 50లో మోకా సర్వే పూర్తి చేయడం జరిగిందని,మంగళవారం నుండి 37 సర్వేనెంబర్లో ప్రారంభిస్తున్నామని, ఇందుకు రైతులు పూర్తిగా సహకరించాలని, అనంతరం ఒకటి నుండి 49 సర్వే నంబర్లలో ఉన్న సమస్యలను సైతం పరిష్కరిస్తామని, ఉన్నభూమి కన్నా ఎక్కువ రికార్డు అయినందున సమస్యలు వచ్చాయని, సర్వే పూర్తయిన తర్వాత మోకాపై ఉన్న వారి వివరాలన్ని ఆధారం చేసుకుని భూభారతి ద్వారా పట్టాలిస్తామని తెలిపారు. ఫారెస్ట్ భూములు సాగు చేసుకుంటున్న రైతుల సమస్యలను తీర్చేందుకు ఇందిర జల ప్రభ కింద బోర్లు, సోలార్ విద్యుత్ వంటివి ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలిపారు. గ్రామంలో నెలకొన్న ఫారెస్ట్,రెవెన్యూ భూములకు సంబంధించి జాయింట్ సర్వే నిర్వహించాలని తహసిల్దార్ శ్రీధర్ బాబును ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పక్కనే ఉన్న ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న తరగతి గదులు, ప్రహరీ నిర్మాణం, తాగునీరు కిచెన్ షెడ్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ మీటింగ్ లో తీర్మానం చేసి అంచనాలు రూపొందించి పంపించాలని ,నిధులు విడుదల చేస్తామని చెప్పారు. జిల్లా కలెక్టర్ వెంట దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి ,జిల్లా అధికారులు డిపిఓ శంకర్ నాయక్,డి ఈ ఓ బిక్షపతి, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, ఆర్డబ్ల్యూఎస్ ,ట్రాన్స్కో, మైనింగ్ తదితర శాఖ అధికారులు ,చందంపేట తహసిల్దార్, ఎంపీడీవో, ఎంఈఓ, తదితర అధికారులతో పాటు ,పొగిళ్ల, కంబాలపల్లి సర్పంచులు తదితరులు ఉన్నారు.

# చేవెళ్ల మాజీ ఎంపీ కుటుంబాన్ని పరామర్శించిన సొసైటీ మాజీ చైర్మన్

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,మార్చి 24.**

చేవెళ్ల మాజీ ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి మాతృమూర్తి చంద్రకళ గత కొద్దిరోజుల క్రితం కన్నుమూసిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో బయ్యారం సొసైటీ మాజీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి మంగళవారం హైదరాబాదులోని మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి స్వగృహానికి వెళ్లి శోకతప్తులైన రంజిత్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని,తీవ్ర సంతాపాన్ని తెలియజేశారు.చంద్రకళ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించినట్లు వారు తెలిపారు.వారి వెంట సొసైటీ మాజీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి,తిరుమల చంద్రరెడ్డి,వేల్పుల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



# కొత్తగూడెం నుండి తిరుపతి షిరిడి కి ప్రత్యేక రైళ్ళు ఏర్పాట్ చేయాలి

**కొత్తగూడెం రైల్వే స్టేషన్ మేనేజర్ కి వినతి పత్రం అందజేత**

**దుర్గాప్రసాద్ మరియు వ్యాపారస్తులు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 24.**

కొత్తగూడెం నియోజకవర్గం వ్యాపారస్థులు కొత్తగూడెం రైల్వేస్టేషన్ మేనేజర్ నీ కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి అనేక మంది నిత్యం కలియుగ దైవం అయిన శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దర్శనార్థం తిరుపతి కి మరియు ప్రఖ్యాతి గాంచిన షిరిడి శ్రీ సాయి బాబా దర్శనార్థం అనేక మంది భక్తులు నిత్యం వేలాదిగా జిల్లా నలుమూలల నుండి తరలివెళ్తున్నారు అనుకూలమైన ప్రయాణ సౌకర్యం లేక అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు తిరుపతి,షిరిడి వెళ్ళాలి అంటే ఖమ్మం లేదా విజయవాడ వెళ్ళే పరిస్థితి ఏర్పడుతుంది అదే కొత్తగూడెం రైల్వే స్టేషన్ నుండి ప్రత్యేక రైళ్ళు ఏర్పాట్ చేస్తే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉంటుందని రైల్వే కి కూడా లాభాలు బాటలో ఉంటాయి అని,అభివృద్ధి చెందిన జిల్లా పారిశ్రామిక ప్రాంతం కేటిపిఎస్, నవభారత్ ,పవిత్ర పుణ్యక్షేత్రం భద్రాచలం ఇలా అనేక అభివృద్ధిలో ముందంజలో ఉన్న ఈ జిల్లా కి కచ్చితంగా ప్రత్యేక రైళ్ళు ఏర్పాట్ చేయాలని వ్యాపారస్థులు వారి యొక్క విన్నపం స్టేషన్ మేనేజర్ కి తెలియజేశారు ఈ కార్యక్రమములో:లక్ష్మ నారాయణ,దుర్గ ప్రసాద్,రాహుల్,లక్ష్మణ్, తిరుపతయ్య,పవన్,రాజేష్, శంకర్,కృష్ణ మూర్తి,చిన్న స్వామి, కాశి,మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు



# ఆర్థిక సహాయాన్ని అందించిన 5వ వార్డ్ జెర్కోని. మమత రాజు

**ఇబ్రహీంపట్నం, 24 మర్చి నేషనలిస్ట్ వాయిస్**

రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం మున్సిపాల్టీ పరిధి లో 5వ వాడు లో మరణించిన కొండ్రు పెంటమ్మ కుటుంబని పరామర్శించి ఆ కుటుంబానికి సహాయ సహకారాలు అందిస్తామని ఆర్థిక సహాయంగా క్వింటాల్ బియ్యం 5 వార్డ్ కౌన్సిలర్ జెర్కోని మమత రాజు, ఆదేశాల మేరకు అందజెసిన జెర్కోని విరేష్, ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మున్సిపాల్టీ మాజి కౌన్సిలర్ మంద సుధాకర్, కొండ్రు లింగం, కొండ్రు రవి, కొండ్రు ప్రభు, కొండ్రు మహేష్, యాచారం సురేష్, కోండ్రు వికాస్, కొండ్రు ప్రమోద్, బండారి సంతోష్, ఎదుల వినాయి, కోండ్రు నితిన్, కోండ్రు తిలక్, చింతపట్ల యుగంధర్, నేనవవత్ జెలేందర్ (చిన్న) కుటుంబ సభ్యులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కిష్టాపూర్ హై స్కూల్ కు కంప్యూటర్ టేబుళ్లను విరాళంగా అందించినసర్పంచ్ వాసాల నరేష్

**జన్నారం 24 మార్చి (నేషనలిస్ట్ వాయిస్)**

మంచిర్యాల జిల్లా పరిధిలోని జన్నారం మండలం లోగ లహైస్కూల్ కు మంగళవారం నాలుగు కంప్యూటర్ టేబుల్ల ను నాలుగు కంప్యూటర్ టేబుల్లని విరాళంగా అందజేశారు.ఈకార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు నోముల మధుసుదన్, గట్టు మహేష్, హనుమండ్ల నాగరాజు,గాజుల దేవేందర్, ఓడిపెల్లీ రాజేష్,సురిమిళ్ళ భాస్కర్ ఉపాధ్యాయ బృందం, ప్రధానోపాధ్యాయులు రాజన్న, కమలాకర్, ప్రకాశ్, రాజన్న, శర్మ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైస్కూల్ కు కంప్యూటర్ టేబుళ్లను విరాళంగా అందించిన సర్పంచ్ వాసాల నరేష్ ను అభినందించి కృతజ్ఞతలు తెలిపారు .



# టీబీ రహిత సమాజమే లక్ష్యం ఘనంగా ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ ర్యాలీ

**జమ్మికుంట, మార్చి 24 నేషనలిస్ట్ వాయిస్**

టీబీ అంతం – మన అందరి పంతం అనే నినాదంతో జమ్మికుంట మున్సిపల్ పరిధిలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకొని భారీ అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వరుణ గారి ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలుర పాఠశాల విద్యార్థులతో కలిసి నిర్వహించిన ఈ ర్యాలీ పట్టణ పురవీధుల్లో ప్రజలను ఆలోచింపజేసింది.

**ఉచిత పరీక్షలు - ఉచిత మందులు**

ఈ సందర్భంగా డాక్టర్ వరుణ మాట్లాడుతూ, క్షయ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తిస్తే పూర్తిస్థాయిలో నయం చేయవచ్చని భరోసా ఇచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో టీబీ పరీక్షలు మరియు నాణ్యమైన మందులు పూర్తిగా ఉచితంగా లభిస్తాయని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

**టీబీ లక్షణాలపై అవగాహన:**

హెల్త్ ఎడ్యుకేటర్ అడిదెల మోహన్ రెడ్డి విద్యార్థులకు వ్యాధి లక్షణాలను క్లుప్తంగా వివరించారు:– రెండు వారాలకు మించి తగ్గని దగ్గు, జ్వరం ఉండటం.– బరువు తగ్గడం, ఆకలి మందగించడం.– రాత్రి వేళల్లో చెమటలు పట్టడం.– కఫంలో రక్తం పడటం, తీవ్రమైన అలసట.ఇలాంటి లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని ఆయన సూచించారు.

**వడదెబ్బపై హెచ్చరిక:**

పెరుగుతున్న ఎండల దృష్ట్యా విద్యార్థులు, ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూడా ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా అనేక అంటువ్యాధులను నిరోధించవచ్చని తెలిపారు.

**నినాదాలు.. మానవహారం.. ప్రతిజ్ఞ:**

ర్యాలీ అనంతరం విద్యార్థులు మానవహారంగా ఏర్పడి టీబీ రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ చేశారు. విద్యార్థుల నినాదాలతో జమ్మికుంట పురవీధులు మారుమోగాయి.

**పాల్గొన్న ముఖ్యులు:**


ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యేసు మణి, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎం రాధ, టీబీ క్లస్టర్ కోఆర్డినేటర్ తిరుపతి, ఆశా కార్యకర్త సునీత, పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



# మావోయిస్టు కీలక నేత లొంగుబాటు - సంచలనం!

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 24.**

దండకారణ్యం ప్రాంతంలో మావోయిస్టు కార్యకలాపాలకు పెద్ద దెబ్బ తగిలే పరిణామం చోటుచేసుకుంది మావోయిస్టు పార్టీ దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ (ఐఖ్గాజ) సభ్యుడు, పశ్చిమ బస్తర్ డివిజన్ కమాండర్గా పనిచేస్తున్న పాపారావు పోలీసుల ముందు లొంగుబాటు అయ్యారు. ఆయనతో పాటు సుమారు 12 నుంచి 17 మంది మావోయిస్టు సభ్యులు కూడా ఆయన్ను అనుసరించి సమర్పణ చేశారు. దశాబ్దాలుగా మావోయిస్టు పార్టీలో కీలక బాధ్యతలు నిర్వహించిన పాపారావు వంటి ప్రముఖ నేత లొంగుబాటు అవ్వడం భద్రతా వర్గాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పరిణామం మావోయిస్టు కార్యకలాపాలపై గణనీయమైన ప్రభావం చూపే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు.ఇటీవల ప్రభుత్వం చేపట్టిన లొంగుబాటు & పునరావాస విధానాలు, అలాగే భద్రతా బలగాల కట్టుదిట్టమైన చర్యల వల్ల మావోయిస్టుల్లో నిరుత్సాహం పెరుగుతున్నట్లు సమాచారం. అభివృద్ధి కార్యక్రమాలు, స్థానిక ప్రజల మద్దతు పెరగడం కూడా ఈ నిర్ణయానికి కారణమై ఉండొచ్చని విశ్లేషకులు అంటున్నారు.ఈ లొంగుబాటు నేపథ్యంలో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో భద్రతా పరిస్థితులు మరింత మెరుగుపడే అవకాశం ఉందని అధికారులు అభిప్రాయపడుతున్నారు.



# రోడ్ల మరమ్మతులు చెయ్యాలని మంత్రికీ వినతి

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,మార్చి 24.**

బయ్యారం మండల కేంద్రానికి చెందిన హైదరాబాద్‌లో పనిచేస్తున్న సీనియర్ జర్నలిస్టులు చిక్కుల శ్రీనివాస్, గొట్టిముక్కల చంద్ర శేఖర్ బయ్యారం మండలంలో పలు సమస్యలను రాష్ట్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా రోడ్లు,భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని మంగళవారం కలిసి మహబూబాబాద్ నుంచి బయ్యారం వెళ్లే హైవే రోడ్డు దుస్థితిపై,అలాగే పాకాల వాగుపై పాత బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకుని ఎప్పుడు ప్రమాదం జరుగుతుందో అన్న భయంతో ప్రజలు ప్రయాణిస్తున్నారని మంత్రి దృష్టికీ తీసుకెళ్లారు.ఈ సందర్భంగా రోడ్డు మరమ్మతులు చేపట్టడంతో పాటు బ్రిడ్జి పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు.సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన మంత్రి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చినట్లు జర్నలిస్ట్ లు చిక్కుల శ్రీనివాస్, గొట్టిముక్కల చంద్ర శేఖర్ లు మంగళవారం తెలిపారు.



# మిన్నంటిన డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాటం రెండో రోజుకు చేరిన నిరసన దీక్షలు

**హుజూరాబాద్ 24 మార్చి 23 నేషనలిస్ట్ వాయిస్**

హుజూరాబాద్ పట్టణ శివారులోని రంగాపూర్, రాంపూర్ గ్రామాల పరిధిలో ప్రభుత్వం ప్రతిపాదించిన డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా స్థానిక ప్రజల ఆందోళన ఉధృత రూపం దాల్చుతోంది. మంగళవారం నాటికి ఈ నిరసన దీక్షలు రెండో రోజుకు చేరుకున్నాయి. హుజూరాబాద్‌లోని ప్రధాన కేంద్రమైన అంబేద్కర్ చౌరస్తాలో వందలాది మంది గ్రామస్థులు చేపట్టిన ఈ దీక్షలతో పట్టణంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. నిరసనలో వెల్లువెత్తిన జనసందోహం ఈ ఆందోళనలో కేవలం రంగాపూర్, రాంపూర్ గ్రామస్థులే కాకుండా, పక్కనే ఉన్న సింగాపూర్, తుమ్మనపల్లి గ్రామాల ప్రజలు కూడా భారీ సంఖ్యలో తరలివచ్చారు. "డంపింగ్ యార్డ్ వద్దు – ప్రాణ రక్షణ ముద్దు" అంటూ నినాదాలతో హోరెత్తించారు. తమ సాగు భూములు, నివాస ప్రాంతాలు కలుషితమవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. జయన్న ఫౌండేషన్ మద్దతు జైపాల్ రెడ్డి హెచ్చరిక ఈ దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపిన జయన్న ఫౌండేషన్ అధ్యక్షులు జైపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.



**ఆయన ప్రసంగంలోని ముఖ్యాంశాలు:**

1. ప్రాణాలతో చెలగాటం: 'వేస్ట్ టు ఎనర్జీ' ప్లాంట్ అనేది కేవలం ఒక అందమైన పేరు మాత్రమేనని, దీని వెనుక ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టే కుట్ర ఉందని విమర్శించారు.
2. వ్యాధుల భయం: ఈ ప్లాంట్ ఏర్పాటు వల్ల వెలువడే విషవాయువుల కారణంగా సుమారు 15 కిలోమీటర్ల మేర ప్రజలు శ్వాసకోశ సంబంధిత వ్యాధులు, చర్మ వ్యాధులు మరియు భయంకరమైన అంటువ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు.
3. పర్యావరణ విధ్వంసం: భూగర్భ జలాలు కలుషితమై భవిష్యత్తు తరాలకు సాగునీరు, తాగునీరు కరువయ్యే పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.

**ప్రధాన డిమాండ్లు:**

– ప్రభుత్వం వెంటనే డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలి. – జనావాసాలకు, సాగు భూములకు దూరంగా ప్రత్యామ్నాయ ప్రాంతాన్ని ఎంపిక చేయాలి.– మొండిగా ముందుకు వెళ్తే ఈ పోరాటాన్ని రాష్ట్రస్థాయికి తీసుకెళ్తామని గ్రామస్థులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మహిళలు, యువకులు మరియు వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# గంధంపల్లి పిహెచ్ సి లో ఉచిత హెల్త్ క్యాంపును ప్రారంభించిన సర్పంచ్

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,మార్చి 24.**

బయ్యారం మండలం కొత్తపేట పంచాయతీలో గంధంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా మంగళవారం మెగా ఉచిత హెల్త్ క్యాంప్ ను కొత్తపేట సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్త్రీ వైద్య నిపుణులు,డెంటల్,అర్థోపేడిక్,కళ్ళ వైద్య నిపుణులు,జనరల్ మెడిసిన్ వైద్యులు ఈ మెగా ఉచిత వైద్య శిబిరంలో సేవలు అందించారు.కంటి సమస్యలు,కిళ్ల నొప్పులకు,గర్భిణీలకు సంబంధించిన పరీక్షలు,అలాగే రక్త పోటు,షుగర్ పరీక్షలు,క్షయ పరీక్షలు,దంతా పరీక్షల లాంటి అన్ని రకాల పరీక్షలు నిర్వహించి,ఉచితంగా మందులు అందజేశారు.ఈ కార్యక్రమంలో బయ్యారం పిహెచ్ సి డాక్టర్ ఉస్మాన్, ఉపసర్పంచ్ రావి విరభద్రరావు,రవి ఫార్మాసిస్ట్ పవన్,ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# వికెసిఎం ఓసిలో సింగరేణి సంస్థ యంత్రాలతోనే బొగ్గు ఉత్పత్తి చేయాలి

సింగరేణి కార్మికులతోనే బొగ్గు వెలికితీత పనులు చేపట్టాలి.
బదిలీపై వెళ్లిన కార్మికులను తిరిగి వికెసిఎం ఓసికి బదిలీ చేయాలి.
సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం చెల్లించాలి.
కార్మిక హక్కుల సాధన కోసం ఐక్య పోరాటాలు నిర్మిద్దాం.
సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎస్ కె సాబీర్ పాషా.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 24.**

కొత్తగూడెం వికెసిఎం ఓపెన్ క్యాస్టులో సింగరేణి సంస్థ యంత్రాలతో, సింగరేణి కార్మికులతోనే బొగ్గు వెలికితీత పనులు చేపట్టాలని, ప్రైవేటీకరణవైపు యాజమాన్యం మొగ్గు చూపితే ప్రతిఘటిస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా డిమాండ్ చేశారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో మంగళవారం కొత్తగూడెం సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరసన దీక్షను సాబీర్ పాషా ప్రారంభించారు. అనంతరం అయన మాట్లాడుతూ వికె సిహెచ్పి క్రషర్ల నిర్వహణ బాధ్యతలను ప్రైవేటుకు అప్పగించే కుట్రలు చేస్తున్నారని, ఈ నిర్ణయాలను ఉపసంహరించుకోవాలన్నారు. కొత్తగూడెం పివికె–5 ఇంక్లైన్ నుండి వెళ్లి సత్తుపల్లిలో సుదీర్ఘకాలంగా డెప్యూటేషన్ పై పనిచేస్తున్న జనరల్ అసిస్టెంట్లను సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్లుగా మార్పు చేసి, వారికి తిరిగి కొత్తగూడెం ఏరియాలో పోస్టింగులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో జికె ఓపెన్ క్యాస్ట్ నుండి సత్తుపల్లికి వెళ్లిన సింగరేణి ఉద్యోగులందరినీ తక్షణమే వికెసిఎం ఓసికి వెనక్కి తీసుకురావాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందన్నారు. సంస్థ లాభాల్లో కీలక పాత్ర పోషిస్తున్న కాంట్రాక్టు కార్మికులకు చట్టబద్ధమైన కనీస వేతనం చెల్లించడంలో యాజమాన్యం నిర్లక్ష్యం వహించడం తగదని విమర్శించారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గనిగల వీరాస్వామి, కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ కార్యదర్శి వట్టి కొండ మల్లికార్జున్ రావు, కొత్తగూడెం కార్పొరేట్ కార్యదర్శి ఎస్ వి రమణమూర్తి, సత్తుపల్లి బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్, యూనియన్ బ్రాంచ్ సహాయ కార్యదర్శులు జక్కుల గట్టయ్య, రాము, నాయకులు కత్తర్ల రాములు,సంధ్యబోయిన శ్రీనివాస్, ఎస్.నాగేశ్వర్రావు, భూక్య రమేష్, మధు కృష్ణ, ఎం ఆర్ కే ప్రసాద్, కమల్, సలిగంటి బాబు,బండారు మల్లయ్య, మండల రాజు, ఉరుసు సుదర్శన్, ఎనగందుల కోటి,చందర్రావు, కే రామచందర్, వీర కుమార్, రవి,16వ డివిజన్ కార్పొరేటర్ మునిగడప పద్మ, సిపిఐ జిల్లా నాయకులు కంచర్ల జమలయ్య,ఎస్.కె ఫయుం, మునిగడప





వెంకటేశ్వర్రావు, భూక్య శ్రీనివాస్, బరిగెల భూపేష్, తోటరాజు, కోయడ వెంకన్న, సామర్ల సమ్మయ్య రమాకాంత్, మాటేటి అంజయ్య, అన్నవరం తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ బిఎస్పీ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ ప్రభాకర్ (ప్రభు) కు ఘన సన్మానం

**హుజూరాబాద్ 24 మార్చి నేషనలిస్ట్ వాయిస్**

బిఆర్ఎస్ పార్టీ నుండి బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) లో చేరి, హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్‌గా నియమితులైన డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు) కు ఘన సన్మానం జరిగింది. ఆయన నివాసంలో పలువురు ప్రముఖులు ఆయనను కలిసి శాలువాతో సత్కరించి, స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజా సమస్యలపై పోరాడాలి: సీనియర్ జర్నలిస్ట్ పబ్బు శ్రీనివాస్ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ పబ్బు శ్రీనివాస్ మాట్లాడుతూ, డాక్టర్ ప్రభాకర్ నియామకం అభినందనీయమని కొనియాడారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, వాటి పరిష్కార దిశగా చొరవ చూపాలని ఆయన కోరారు. ముఖ్యంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలని సూచించారు.

**సన్మాన కార్యక్రమంలో చర్చించిన ముఖ్యాంశాలు:**

1. బహుజన రాజ్యాధికారం: బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ మరియు అగ్రకులాల పేదలను ఏకం చేస్తూ బహుజన రాజ్యాధికారం కోసం అహర్నిశలు శ్రమించాలని ఆకాంక్షించారు.
2. హుజూరాబాద్ గడ్డకు గుర్తింపు: హుజూరాబాద్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ముందంజలో ఉంచేలా డాక్టర్ ప్రభాకర్ నాయకత్వం ఉండాలని పేర్కొన్నారు. 3. యువత భాగస్వామ్యం: డాక్టర్ ప్రభు నాయకత్వంలో యువకులందరూ బీఎస్పీలో చేరి, బహుజన వాదాన్ని మరింత బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఇనుగాల సతీష్, బండి రవీందర్ మరియు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఇబ్రహీంపట్నం నుండి పాదయాత్రతో కలెక్టర్ కార్యాలయం ముట్టడి

- రామోజీ ఫిల్మ్ సిటీ లో పేదలకు కేటాయించిన ఇళ్ల స్థలాలు తక్షణమే ఇవ్వండి - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

**ఇబ్రహీంపట్నం, 24 మర్చి నేషనలిస్ట్ వాయిస్**

రంగారెడ్డి జిల్లా, రామోజీ ఫిల్మ్ సిటీలో పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, ఇండ్లు , పింఛన్లు, ఉపాధి కూలీల సమస్యల పరిష్కారానికి ఇబ్రహీంపట్నం నుండి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్రను ప్రారంభించిన సీపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, జిల్లా కార్యదర్శి యాదయ్య, ఈ సందర్భంగా సీపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు ఇచినహామీలు హామలు చెయ్యాలని రామోజీ ఫిల్మ్ సిటీలో పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, ఉపాధి హామీ పథకం పాటిస్తంగా అమలు చేయాలని , యాచారం, మంచాల మండలం లో పేదలకు ఇచ్చిన భూములను ఈ ప్రభుత్వం లాక్కునే ప్రయత్నాలు చేస్తుందని జాన్ వెస్లీ ప్రభుత్వం పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్నో ఏండ్లుగా సాగుచేస్తున్న రావిరాల లో రైతుల భూములకు పట్టాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. యూపీఏ ప్రభుత్వం హయాంలో వామపక్ష పార్టీలు కొట్లాడి తెచ్చుకున్న ఉపాధి హామీ పథకం నీ తొలగించాలని ప్రభుత్వం చూస్తుందని , ఉపాధి కూలీలు పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చెయ్యాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ప్రజల సమస్యలను పరిష్కారం చెయ్యాలని డిమాండ్ చేశారు. లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమమని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.




# శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి ఆత్రం సుగుణక్కకు ఆహ్వానం

**జన్నారం 24 మార్చి (నేషనలిస్ట్ వాయిస్)**

ఆసిఫాబాద్ పట్టణంలోని జన్కాపూర్ శ్రీ కోదండ రామాలయంలో ఈనెల 27న నిర్వహించనున్న సీతారాముల వారి కల్యాణ మహోత్సవానికి హాజరుకావాలని డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్కను ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆసిఫాబాద్‌లోని డీసీసీ కార్యాలయంలో సుగుణక్కను మర్యాదపూర్వకంగా కలిసి, ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమానికి ఆమెను ముఖ్య అతిథిగా ఆహ్వానిస్తూ, మహోత్సవంలో పాల్గొనాలని కోరారు.ఆహ్వానాన్ని స్వీకరించిన సుగుణక్క, ఆలయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేసి, కార్యక్రమానికి హాజరయ్యేందుకు సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి, కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో దేగల సత్యనారాయణ, భద్రయ్య, పెరిగిరి,శివ చందు, శైలెందర్, నాగరాజు, తిరుపతి శ్రీకాంత్, మహేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



మన నేషనలిస్ట్ వాయిస్ తెలుగు దిన పత్రిక
RNI : TGTEL/25/A4284



# జగ్జీవన్ రామ్, అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి

సమన్వయంతో విజయవంతం చేయాలి

కలెక్టర్ గరిమ అగ్రవాల్

ఐడీఓసీలో మహనీయుల జయంతి వేడుకల సన్నాహక సమావేశం

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి మార్చి 24**

మహనీయులు బాబు జగ్జీవన్ రామ్, బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వచ్చేనెల (ఏప్రిల్) 5 వ తేదీన బాబు జగ్జీవన్ రామ్,ఏప్రిల్ 14వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించ నుండగా, ఎస్సీ సంక్షేమ శాఖ ఆద్వర్యంలో సన్నాహక సమావేశం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం నిర్వహించగా ముఖ్య అతిథిగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. మహనీయులు బాబు జగ్జీవన్ రామ్, బీఆర్ అంబేద్కర్ భారత దేశ నిర్మాణంలో అందించిన విశేష సేవలను స్మరించుకునేందుకు ఏటా వారి జయంతి వేడుకలను నిర్వహిస్తున్నామని తెలిపారు. మహనీయులు అందరి వారని పేర్కొన్నారు. ఆయా మహనీయుల జయంతి సందర్భంగా జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో ఉన్న వారి విగ్రహాల వద్ద పారిశుధ్య పనులు ప్రతి రోజూ చేయించాలని సూచించారు. వేడుకలకు ఆయా శాఖల అధికారులు హాజరు కావాలని ఆదేశించారు. ఎస్సీ సంక్షేమ శాఖ ఆద్వర్యంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో జయంతి వేడుకలకు ఘనమైన ఏర్పాట్లు చేసి విజయవంతం చేయాలని సూచించారు. సెస్ అధికారులు విద్యుత్ సరఫరాలో ఇబ్బంది లేకుండా చూడాలని, జిల్లా



వైద్యాధికారి వైద్యులు, సిబ్బందితో శిబిరం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ విద్యార్థుల హాస్టల్ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, అన్ని రెసిడెన్షియల్, హాస్టల్ లలో గీజర్ సదుపాయం కల్పించామని తెలిపారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం, సౌకర్యాల పరిశీలనకు అన్ని రెసిడెన్షియల్, హాస్టల్స్, స్కూళ్లకు మండల, జిల్లా స్థాయి అధికారులను నియమించామని పేర్కొన్నారు. అనంతరం వివిధ సంఘాల ప్రతినిధులు పలు అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. సమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, ఏఎస్ డబ్ల్యూఓ విజయలక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ స్వప్న, జిల్లా వైద్యాధికారి రజిత, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు కి కొత్తకోటలో ఘన స్వాగతం!!

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ హిందూ వాహిని రాష్ట్ర అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది భూమిరెడ్డి రాజ వర్ధన్ రెడ్డి మాతృమూర్తి ఈ మధ్యనే మరణించడం జరిగింది బిజీ షెడ్యూల్ కారణంగా అంత్యక్రియలకు హాజరు కాలేకపోయినా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు,మాజీ శాసనమండలి సభ్యులు ఎన్. రామచంద్ర రావు ఈరోజు అజ్జకొల్లులోని రాజవర్ధన్ రెడ్డి ని వారి నివాసంలో పరామర్శించడానికి విచ్చేసిన సందర్భంగా కొత్తకోట చత్రపతి శివాజీ మహారాజ్ చౌరస్తాలో ఘనంగా స్వాగతం పలికిన బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి సబి రెడ్డి వెంకట్ రెడ్డి సీనియర్ నాయకులు రామన్న వెంకటేశ్వర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు మండల అధ్యక్షులు సంత వెంకటేష్ తదితరులు







## భారతమాత ముద్దుబిడ్డ షహీద్ భగత్ సింగ్ 95వ వర్ధంతి


- ఆరుట్ల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘన నివాళులు.

- భయం అనే ఆలోచనలు మెదడులోకి రానీయకు

ఆ ఆలోచనలే నిన్ను పిరికి వాడిని చేస్తాయి భగత్ సింగ్

**ఇబ్రహీంపట్నం, 24 మర్చి నేషనలిస్ట్ వాయిస్**

రంగారెడ్డి జిల్లా, ఆరుట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిందం శ్రీశైలం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ మాట్లాడుతూ. దేశ స్వాతంత్రం కోసం అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప వ్యక్తి, ఒక లక్ష్యం కోసం పోరాడిన జీవితానికి అలాంటి ముగింపు గర్వకారణమే కానీ దయానియం కాదు, తన మరణము ముందు తరాలకు త్యాగమనే సుగుణంలో సాగుతుందని, మానవాళికి సేవ చేయడానికి, పీడితులకు విముక్తి కలిగించడానికి యువతరం ముందుకు వచ్చినప్పుడే నవయుగనికి నాంది ప్రస్తావన జరుగుతుందని వారినీ స్మరిస్తూ. షాహిద్ భగత్ సింగ్ 95వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మోహన్ నాయక్, మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి సలాం, వార్డు సభ్యులు ఎండి ఇమ్రాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడ్డిమల్ల చంద్రయ్య, మార సురేష్, అంతటి రాజు గౌడ్, జిలమోని శ్రీనివాస్, వస్పరి కుమార్, ఇందిరమ్మ కమిటీ సభ్యులుబుట్టి కృష్ణ, చెరుకు నరసింహ, కంబాలపల్లి బుగ్గరాములు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగల పరమేశ్, రావుల నాగరాజు, దాసరమోని అశోక్ ముదిరాజ్, ఆర్ల శ్రీకాంత్, కొల్లోజు విశ్వనాథ్ చారి, ఆడెపు మధు, కొల్లోజు మహేష్ చారి, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



## రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

-రైతుభరోసాతో రైతుల జీవితాల్లో భరోసా నింపిన సీఎం

- తాజా బడ్జెట్ లోనూ వ్యవసాయానికి ప్రాధాన్యం

- యూత్ కాంగ్రెస్ ఆరుట్ల అధ్యక్షులు బుడిగల పరమేష్

**ఇబ్రహీంపట్నం, 24 మర్చి నేషనలిస్ట్ వాయిస్**



రంగారెడ్డి జిల్లా, తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతు భరోసా పథకం ద్వారా రైతుల జీవితాల్లో వెలుగులు నింపిందని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ లో రైతులకు పెద్దపీట వేసిందని ఆరుట్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగల పరమేష్ అన్నారు. మంగళవారం రోజున మంచాల మండల్ కేంద్రంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే గత బిఆర్ఎస్ ప్రభుత్వం వలె కల్లబొల్లి మాటలు చెప్పి పబ్బం గడుపుకునే ప్రభుత్వం కాదని ఇది చేతల ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడే ప్రభుత్వం కాబట్టి 2026-27 వార్షిక బడ్జెట్ లో వ్యసాయ శాఖ కు 23,179 కోట్లు కేటాయించడం జరిగిందని అన్నారు. తాజాగా రైతు భరోసా డబ్బులను తొలి విడతలో భాగంగా ఎకరానికి 6000 రూపాయల చొప్పున రైతుల ఖాతా లో జమ చేయడం జరిగిందని అదే విధంగా మూడు విడతల్లో మిగతా మొత్తం జమచేయడం

## బండలేమూర్ గ్రామంలో హెరిటేజ్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం

**ఇబ్రహీంపట్నం, 24 మర్చి నేషనలిస్ట్ వాయిస్**

రంగారెడ్డి జిల్లా, మండల పరిధి లో ని బండ లేమూర్ గ్రామంలో మంగళవారం హెరిటేజ్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. పశువుల కు సిజినల్ వ్యాధులు ప్రబల పడకుండా రైతులు వాటిపై అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ ప్రభాకర్ సుచించారు. ముఖ్యంగా వాటికి కావల్సిన నట్టల మాత్రలు, కాల్షియం, మినరల్ మిక్సర్, వాడకం దాన వాడకం విధానం రైతులకు తెలియజేశారు. అదే విధంగా పశువులకు ఇన్సూ రెన్సు సౌకర్యం ఉందని తెలియజేశారు. రైతులు హెరిటేజ్ సేవలు ఉపయోగించుకోవాలనారు. ఈ కార్యక్రమంలో యాచారం బీఎంసి మేనేజర్ శ్రీనివాస్ నాయుడు , బండ లేమూర్ హెరిటేజ్ పాల సేకరన కేంద్రం నిర్వహకులు గునుకుల పరమేశ్ యాదవ్, హెరిటేజ్ పాడి రైతులు వట్టి పెద్దులు, బీమనమోని వెంకటయ్య, పతులోత్ శ్రీకాంత్ ,వర్త్య లక్షమా, జోగు రాజు, జోగు శంకర్, జర్పుల సుఖ్య, సాగర్, రాజేందర్, శంకర్, ప త్లోత్ బాలు, గునుకుల ఎల్లయ్య, మహేష్ , వట్టి పరమేశ్, మారయ్య , మొమ్మద్ పాషా, జపాల నవీన్ , జక్కుల శంకరయ్య, పతులోత్ బిచ్చ, పాండు, తదితరులు పాల్గొన్నారు.




## పలు వివాహ వేడుకలకు హాజరైన డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

**జన్నారం 24 మార్చి (నేషనలిస్ట్ వాయిస్ )**

ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క సోమవారం రాత్రి పలు వివాహ వేడుకలకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. సిర్పూర్-యు మండలం అమృత్‌రావు గూడలో మడావి కుటుంబానికి చెందిన వివాహ మహోత్సవంలో పాల్గొని, నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జైనూర్ మండలం కర్ణంగూడ గ్రామంలో గేడం కుటుంబ వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదిస్తూ వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు. వివాహం అనేది రెండు కుటుంబాలను కలిపే పవిత్ర బంధమని, పరస్పర గౌరవం, ప్రేమతో జీవనం సాగించాలని నూతన దంపతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సీతాగొంది సర్పంచ్ కొట్నాక్ బాపూజీ, పంగిడి సర్పంచ్ మీరాబాయిజాలింశావ్, పుల్లార ఉప సర్పంచ్ రాజు, తొడసం లింగు పటేల్, ఆత్రం రాహుల్, దత్తు,మహమ్మద్, సంతోష్, పట్నాపూర్ సర్పంచ్ బాలాజీ, మన్కుగూడ మాజీ సర్పంచ్ గేడం దిగంబర్, నాయకులు గేడం గోపీచంద్, సంజు, హనుమంతరావు, గేడం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.








## ఇంద్రారెడ్డి కాలనీలో ఘనంగా హనుమాన్ విగ్రహ ప్రతిష్ట పూజలు

- పూజలో పాల్గొన్న బండి గోపాల్ యాదవ్

దంపతులు నేడు విగ్రహ ప్రతిష్ట

**శంషాబాద్. మార్చి 24. నేషనలిస్ట్ వాయిస్ .**



శంషాబాద్ పట్టణంలోని ఇంద్రారెడ్డి కాలనీలో నూతనంగా నిర్మించిన అభయాంజనేయ స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు గత రెండు రోజులుగా ఘనంగా జరుగుతున్నాయి. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ఆలయ పునర్నిర్మాణం చేసి విగ్రహ పునర్ ప్రతిష్ట కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో సాంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్నారు . మూడు రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం వాస్తు హోమం. వాస్తు బలి. దాన్యాదివాసం శాంతి కుంభం నిర్వహించారు. మంగళవారం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య జరిగిన పూజా కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బుధవారం ఆంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్టాపన. ధ్వజస్తంభ ప్రతిష్టాపన చేపడుతున్నట్లు గోపాల్ యాదవ్ తెలిపారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరవుతారని భక్తులు సకాలంలో హాజరై స్వామివారి ఆశీర్వచనాలు తీసుకోవాలని కోరారు.





## శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం గోడపత్రిక,ప్రచార రథం ప్రారంభం

### పాల్గొన్న సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు/సంస్థాన్ నారాయణపురం మండలం మార్చి 24**

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని స్థానిక చౌరస్తాలో శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించే శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా 27 03 2027 శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవ కార్యక్రమము గోడ పత్రికలు,ప్రచార రథం ను ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి. దేవాలయం చైర్మన్ వడ్డేపల్లి రాములు సాగర్,కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.









## నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంపి వేం నరేందర్ రెడ్డిని కలిసిన ఇల్లందు ఎమ్మెల్యే

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,మార్చి 24.**

రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డిని మంగళవారం ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య,బయ్యారం సొసైటీ మాజీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇల్లందు నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి పనులు,ప్రజల సమస్యలు, సంక్షేమ కార్యక్రమాల అమలు గురించి ముఖ్యమంత్రి సలహాదారులు,ఎంపి దృష్టికి తీసుకెళ్లి,నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన సహకారం అందించాలని కోరినట్లు ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలిపారు.సానుకూలంగా స్పందించిన ఎంపి అభివృద్ధి పనులకు సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.ఎమ్మెల్యే వెంట బయ్యారం సొసైటీ మాజీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి,తిరుమల చంద్రరెడ్డి,వేల్పుల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



## జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న అధ్యక్షతన ప్రెస్ మీట్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 24.**

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ముచ్చటగా మూడవసారి ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్లో ప్రవేశపెట్టిన అటువంటి పలు అంశాలను ప్రస్తావిస్తూ.ఇంద్రమ్మ రాజ్యం విషగా బడ్జెట్ను ప్రవేశ పెట్టడం చాలా ఆనందకరంగా ఉంది ఇన్సూరెన్స్ స్కీం అద్భుతం దేశము యావత్ తెలంగాణ ను స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలి చరిత్రలో నిలిచిపోయేటువంటి పథకము తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జూన్ రెండవ తారీకు కోటి 15 లక్షల ప్రజానీకానికి ఒక మంచి పథకాన్ని 5 లక్షలు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పేరుతో పథకాన్ని బడ్జెట్లో పెట్టడం చాలా సంతోషం ప్రజలకు మంచి భరోసాని కలిగిస్తుంది ప్రజా ప్రభుత్వం అదేవిధంగా రైతును రాజును చేసే విధంగా రైతు భరోసాను ఎకరానికి ఆరు వేల చొప్పున ఇవ్వడం చాలా శుభసూచకం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ యువత మహిళ రైతు పరిశ్రమలు విద్యుత్తు గృహ నిర్మాణానికి సంబంధించి బడ్జెట్ను ఆమోదయోగ్యమైనటువంటి ప్రజారంచకమైనటువంటి బడ్జెట్ ఇది అని తెలిపారు డిసిసి ప్రెసిడెంట్ ఈ కార్యక్రమంలో పిసిసి జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు, మాజీ జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు రాష్ట్ర నాయకులు కొత్వాల్ శీను చీకటి కార్తీక్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్, నూకల రంగారావు, డిప్యూటీ మేయర్ సిరిపురం లలిత, అదేవిధంగా పలు డివిజన్ల నుంచి కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు చింతలపూడి శేఖర్, కొండ వెంకన్న పౌలు ఆంతోటి, గౌస్, జై సమిధన సభ్యులు అర్జున్ రావు, పరమేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు




# టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో భాగస్వామ్యులు కావాలి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి మార్చి 24**

బోయినపల్లి మండలం కొదురుపాక పీహెచ్ సీలో ప్రపంచ టీబీ నివారణ దినోత్సవం పేషెంట్లకు పోషకాహార కిట్ల పంపిణీ ఉత్తమ వైద్య సేవలు అందించిన వైద్యులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేత టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దే కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. ప్రపంచ టీబీ నివారణ దినోత్సవాన్ని బోయినపల్లి మండలం కొదురుపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్ సీ)లో మంగళవారం నిర్వహించగా, కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా 15 మంది టీబీ బాధితులకు పోషకాహార కిట్లు, కోడిగుడ్లను కలెక్టర్ గరిమ అగ్రవాల్, అధికారులు పంపిణీ చేశారు. అలాగే టీబీ రహిత గ్రామాలుగా ప్రకటించిన 20 గ్రామాల కార్యదర్శులు, వైద్య సిబ్బందికి ప్రశంసా పత్రాలు, ఉత్తమ సేవలు అందిస్తున్న డాక్టర్లు, వైద్య సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందించి, శాలువాతో సన్మానించారు. వారి సేవలను కొనియాడారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో మొబైల్ ఎక్స్ రే యంత్రం ద్వారా జిల్లాలోని 42 గ్రామాల్లో మొత్తం 100 రోజుల్లో చేయనున్న వ్యాధి నిర్ధారణ పరీక్షల ప్రోగ్రామ్ ను కలెక్టర్ ప్రారంభించారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. టీబీ నివారణ దినోత్సవం సందర్భంగా పోస్టర్లు ఆవిష్కరించి, ప్రతిజ్ఞ చేశారు. కలెక్టర్ మాట్లాడారు. ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మార్చి 6 నుంచి జూన్ 12 వ తేదీ వరకు అన్ని శాఖలకు సంబంధించిన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో ప్రత్యేక వైద్య నిపుణులతో సేవలు అందిస్తున్నామని వివరించారు. రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు సైతం వైద్య పరీక్షలు చేయిస్తున్నామని తెలిపారు. టీబీ ముక్త భారత్ అభియాన్ లో భాగంగా జిల్లాలో టీబీ నిర్ధారణ ఆరోగ్య పరీక్షలు మొబైల్ వాహనం, ఎక్స్ రే యంత్రం ద్వారా




ప్రణాళిక ప్రకారం చేస్తారని, మందులు పంపిణీ చేస్తారని తెలిపారు. మెరుగైన వైద్య సేవల కోసం జిల్లా, ఇతర ఆసుపత్రులకు తరలించి వైద్యం అందించాలని సూచించారు. టీబీ బాధితులకు ప్రతి నెలా రూ. వెయ్యి ఆర్థిక సహాయం ప్రభుత్వం అందిస్తున్నదని వెల్లడించారు. పేషెంట్లు కచ్చితంగా మందులు వాడుతూ.. పోషకాహారం తీసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 360 మందికి పోషకాహార కిట్లు పంపిణీ చేశామని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రజిత, ప్రోగ్రామ్ ఆఫీసర్ అనిత, డిప్యూటీ డీఎం హెచ్ ఓ నాగేంద్ర బాబు, వైద్యులు శంకర్, సత్యనారాయణ, ఆనంద్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ రేణు ప్రియాంక, రాజు కుమార్, తహసీల్దార్ నారాయణ రెడ్డి, సర్పంచ్ కే మంజుల, ఎంపీఓ శ్రీధర్, టీబీ సూపర్ వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆయన ఆలోచన అభివృద్ధి పైనే!!

**ప్రజా సంక్షేమమే పరమావధిగా ముందుకెళ్లడమే ఆయన లక్ష్యం!!**

**పలు అభివృద్ధి అంశాలను శాసనసభ దృష్టికి తీసుకువచ్చిన**

**శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి!!**

**బినేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

లివనపర్తి నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలన్న సంకల్పమే పరమావధిగా భావించి ప్రతిక్షణం అభివృద్ధి ఆలోచనలతోనే ముందుకు సాగుతున్నారు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఈ క్రమంలో మంగళవారం ఎమ్మెల్యే పలు అభివృద్ధి అంశాలను అసెంబ్లీలో ప్రస్తావించారు వనపర్తి నియోజకవర్గంలో హాం ప్రాజెక్టు ద్వారా పలు రహదారుల అభివృద్ధి కోసం రూ. 400 కోట్లతో టెండర్లు పిలిచినందుకు ధన్యవాదాలు తెలియజేశారు ఇందులో భాగంగా వనపర్తి గోపాల్పేట్ బిజినపల్లి వనపర్తి ఖిల్లా ఘణపురం మొల్గర వనపర్తి కొత్తకోట నాలుగు లైన్ల రహదారి వనపర్తి పట్టణ శివారు, రోడ్డు వైన్డింగ్ కు సంబంధించిన డ్రైనేజీల నిర్మాణం కోసం 25 కోట్లు మంజూరు చేయాలని కోరారు అలాగే పెబ్బేరు మున్సిపాలిటీ కోసం మరో 5 కోట్లు మంజూరు చేసేందుకు ప్రపోజల్సు ఇచ్చినట్లు ఎమ్మెల్యే శాసనసభ్యులు తీసుకొచ్చారు వనపర్తి నుంచి పెబ్బేరు మున్సిపాలిటీకి ఉన్న 20 కిలోమీటర్ల పొడవున్న రహదారిని నాలుగు లైన్ల రహదారిగా మార్చాలని ఆ రహదారి కర్నూలుకు లింక్ అయి ఉండటం వల్ల హెవీ ట్రాఫిక్ ఉంటుందని దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన కోరారు ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను సంబంధిత మంత్రులకు సమర్పించినట్లు ఆయన చెప్పారు వనపర్తి జిల్లా కేంద్రంలో ఆర్ అండ్ బి సంబంధించి ఎస్సీ కార్యాలయం నిర్మాణం చేపట్టేందుకు



సంబంధించిన నివేదికలను మంత్రి కి అందించినట్లు అందుకు సంబంధించింది మంజూరి చేయవలసిందిగా ఎమ్మెల్యే

## రీడింగ్ ఛాంపియన్‌షిప్ జిల్లా స్థాయికి విద్యార్థుల ఎంపిక

**పెద్దపల్లి జిల్లా, మార్చి 24 (నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి)**

ప్రాథమిక స్థాయి విద్యార్థుల్లో పఠన సామర్థ్యాన్ని పెంపొందించడం, పుస్తకాల పట్ల ఆసక్తిని అభివృద్ధి చేయడం లక్ష్యంగా మండల స్థాయిలో నిర్వహించిన రీడింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు మండల విద్యాధికారి సిరిమల్లె మహేష్ తెలిపారు. ఈ పోటీల ద్వారా చిన్నారుల్లో స్వచ్ఛంద పఠన అలవాటును పెంపొందించడం, భాషా నైపుణ్యాలను మెరుగుపరచడం ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు.మండలంలోని ప్రాథమిక పాఠశాలల విద్యార్థుల నుంచి తెలుగు మరియు ఆంగ్ల భాషల్లో పోటీలు నిర్వహించగా, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేశారు. మండల స్థాయిలో ఎంపికైన ఈ విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలలో పాల్గొననున్నారు.తెలుగు విభాగంలో ఎంపికైన విద్యార్థులు:జి. శ్రీశాంత్ 5వ తరగతి, ఎంపీపీఎస్ తారుపల్లిబుర్ర వయనతేజ 4వ తరగతి, ఎంపీపీఎస్ పెద్ద రాతపల్లిసి హెచ్ ఆద్య 1వ తరగతి, ఎంపీపీఎస్ మడిపల్లిఆంగ్ల విభాగంలో ఎంపికైన విద్యార్థులు:కె. మాన్విత 2వ తరగతి, ఎంపీపీఎస్ వెన్నంపల్లిఏ. మనస్వి 4వ తరగతి, ఎంపీపీఎస్ పెగడపల్లి ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రఘురాం, జగదీశ్వరచారి, వెంకటేష్, కోటేశ్వర్ పాల్గొన్నారు. న్యాయ నిర్ణేతలుగా పులి శ్రీనివాస్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, బండారి కుమార్, మాధవి వ్యవహరించారు. అదనంగా, మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మండల స్థాయి పోటీలలో విద్యార్థులు చూపిన ప్రతిభ జిల్లా స్థాయిలో కూడా మెరుగైన ఫలితాలు సాధించేందుకు దోహదపడుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.



## మైనింగ్ శాఖపై ప్రజా భవన్ లో అఖిలపక్ష ఐక్యవేదిక ఫిర్యాదు

**వనపర్తి లో ఉన్న గుట్టలు అడవులు కాపాడండి**

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

హైదరాబాదులోని ప్రజా భవన్ లో ప్రతి మంగళవారం జరిగే ప్రజావాణి నీలో భాగంగా ప్రజావాణి ఇన్చార్జ్ ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి చిన్నారెడ్డి కి వినతిపత్రం అందజేసిన అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు. డా" సతీష్ యాదవ్. ఈ సందర్భంగా డాక్టర్ సతీష్ యాదవ్ మాట్లాడుతూ, రెండు సంవత్సరాలుగా వనపర్తి లోని గుట్టలను తవ్వుతున్న అక్రమార్కులకు అండదండలు అందిస్తూ కొందరు ప్రజాప్రతినిధులు, అధికారులు కోట్లలో సంపాదిస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని, లేకుంటే వనపర్తి పేరు మార్చాలని ఎందుకంటే కొండలు, అడవులు ఉన్నాయి కాబట్టి వనపర్తి పేరు వచ్చిందని, అంతేగాక గుట్టలు ఉంటే ఋతుపవనాలను ఆకర్షించి వర్షాలు పడతాయని లేకుంటే వనపర్తి ఎడారి అవుతుందని అరికట్టాల్సిన అవసరం అధికారులకు ఉందని తేల్చి చెప్పారు.ఈ కార్యక్రమంలో డా" సతీష్ యాదవ్, బీ.ఎస్పి కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి మైబూస్, గోపాల్ రావు, బాలస్వామి, శేఖర్ నాయక్, ఎంఐఎం నాయకులు, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.



## తెలంగాణా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం

**రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల**

**రైతు భరోసా నిధుల విడుదలపై కొత్వాల హర్షం**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 24.**

తెలంగాణా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అనీ, రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన సాగిస్తున్నదని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. యాసంగి పెట్టుబడుల క్రింద రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో లిమొదటి విడత 70 లక్షల మంది రైతులకు ఒక ఎకరానికి 6,000 రూపాయలు చొప్పున 3,590 కోట్ల రూపాయలు విడుదల చేయడాన్ని కొత్వాల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ పంట పెట్టుబడి సాయం క్రింద తెలంగాణా ప్రభుత్వం రైతు భరోసా పథకం క్రింద ప్రతి సంవత్సరం రెండు విడతల్లో (ఖరీఫ్, రబి) ఎకరానికి 6 వేల రూపాయలు చొప్పున ఏడాదికి 12 వేల రూపాయలు అందజేస్తున్నదన్నారు. రైతు భరోసా క్రింద లికోటిన్నర ఎకరాలకు 9 వేల కోట్లు రూపాయలు పెట్టుబడి సాయం అందించనుందనీ, మొదటి విడతగా 3,590 కోట్లు, రెండవ విడతగా 2,650 కోట్లను, మూడవ విడతగా 2,760 కోట్లు ఏప్రిల్ నెలాఖరులో మిగతా పైకాన్ని రైతులకు అందజేయనుందన్నారు. సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి వర్గం మొత్తం రైతు పక్షపాతిగా పాలన సాగిస్తున్నారన్నారు. రైతు భరోసా నిధుల విడుదల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లకు రాష్ట్ర రైతులు కృతజ్ఞతలు తెలుపుతున్నారని కొత్వాల అన్నారు.



# నిస్వార్థంగా పనిచేసే ఏకైక సంస్థ బిజెపి

## ఓటరు జాబితాయే మన బ్రహ్మాస్త్రం..
## దొంగ ఓట్లపై డేగకన్ను వేయాలి.
## బీఎల్‌వోలతో నిరంతరం సమన్వయం చేసుకోండి.
## ఖమ్మం ప్రశిక్షణా శిబిరంలో శ్రేణులకు జిల్లా అధ్యక్షుడు కోటేశ్వరరావు దిశానిర్దేశం.

**ఖమ్మం, బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 24.**

కుటుంబ పాలనకు తావులేకుండా, దేశమాత సేవ కోసం జాతీయవాదాన్ని పుణికిపుచ్చుకుని నిస్వార్థంగా పనిచేసే ఏకైక సంస్థ భారతీయ జనతా పార్టీ అని ఆ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు ఉద్ఘాటించారు. పార్టీలో ఒక సాధారణ కార్యకర్త సైతం అత్యున్నతమైన జాతీయ అధ్యక్షుడు కాగలరని, ఆ ఘనత కేవలం భాజపాకే దక్కుతుందని ఆయన స్పష్టం చేశారు. ఖమ్మం నగరంలో మంగళవారం మూడవ పట్టణ అధ్యక్షురాలు దార్ల మల్లేశ్వరి అధ్యక్షతన'పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్' కార్యక్రమం అత్యంత ఉత్సాహపూరితంగా జరిగింది. ఈ శిక్షణా తరగతులకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన.. పార్టీ సిద్ధాంతాలు, పనితీరుపై కార్యకర్తలకు కీలక దిశానిర్దేశం చేశారు. ఇతర పార్టీల నుంచి కొత్తగా భాజపాలోకి వచ్చిన నాయకులు, కార్యకర్తలు ముందుగా పార్టీ సిద్ధాంతాలను పూర్తిగా వంటబట్టించుకోవాలని సూచించారు. పార్టీలో పదవుల కంటే క్షేత్రస్థాయిలో కష్టపడి పనిచేసే బూత్ స్థాయి అధ్యక్షుడికే అత్యున్నత గౌరవం ఉంటుందని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు.రాబోయే ఎన్నికల కురుక్షేత్రంలో విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. రాజకీయంగా ఉన్నత స్థాయికి ఎదగాలనుకునే ప్రతి నాయకుడు ముందుగా తమ బూత్ పరిధిలోని ఓటరు జాబితాపై (ఓటర్ లిస్ట్) సంపూర్ణ పట్టు సాధించాలన్నారు. ఓటరు జాబితా సవరణకు సంబంధించి ప్రస్తుతం జరుగుతున్న 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' (ఎస్ఐఆర్)



ప్రక్రియలో కార్యకర్తలు అత్యంత చురుగ్గా వ్యవహరించాలని సూచించారు. తమ బూత్ పరిధిలో ఎంత మంది ఓటర్లు ఉన్నారు? వారిలో ఎవరైనా మరణించారా? వేరే ప్రాంతాలకు వలస వెళ్లారా? తదితర వివరాలను ఎప్పటికప్పుడు నిశితంగా గమనించాలన్నారు. ముఖ్యంగా రోహింగ్యాలు లేదా ఇతర ప్రాంతాలకు చెందిన వారు అక్రమంగా దొంగ ఓట్లు నమోదు చేసుకున్నారా అనే దానిపై ప్రత్యేక నిఘా ఉంచాలని, అలాంటి వాటిని తక్షణమే అడ్డుకోవాలని హెచ్చరించారు.ప్రత్యర్థి పార్టీల నాయకులు కుట్రపూరితంగా భాజపాకు సానుభూతిపరులైన ఓటర్ల పేర్లను తొలగించే ప్రమాదం ఉన్నందున ముందే అప్రమత్తం కావాలన్నారు. ప్రతి బూత్‌కు బాధ్యత వహించే బూత్ లెవల్ అధికారులతో (బీఎల్‌వో) ఎప్పటికప్పుడు మమేకమవుతూ సమన్వయం చేసుకోవాలని, జాబితాను పక్కాగా సరిచూసుకోవాలని కార్యకర్తలకు సూచించారు. ప్రతి కార్యకర్తా ఓటర్లతో మమేకమై క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు వేయాలని ఈ సందర్భంగా ఆయన ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సన్నీ ఉదయ ప్రతాప్, గెంటెల విద్యాసాగర్, మేకల నాగేందర్, నకిరేకంటి వీరభద్రం,డోకుపర్తి రవీందర్, ఫమ్మి అనిత, ఆర్ వి ఎస్ యాదవ్ , శాసనాల సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# దొంగలు బాబోయ్ దొంగలు

- పాత సారపాక లో రెండు ఇళ్లల్లో చోరీ
- మమ్మల్ని పట్టుకోగలరా?? అనే విధంగా ఒకే ప్రాంతంలో దొంగల సైరవిహారం
- తాళాలు వేసి ఉన్న ఇంటి లో చొరబడి బంగారు ఆభరణాలు దోచుకెళ్లారు
- మరో ఇంట్లో ఇంటి వరండాలో ఉంచిన బైక్ చోరీ చేశారు
- వీరు ఊరి దొంగలా,లేక తెలుసుకొని వచ్చిన బయట దొంగలా ??

**(నేషనలిస్ట్ వాయిస్) మార్చి 24, పినపాక ప్రతినిధి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక, పాత సారపాక కు చెందిన పుట్టి రాజు ఆర్చి ప్రక్క సందు అదేవిధంగా పోట్రు అనిల్ ఇంట్లో చోరీ చేశారు . పుట్టి రాజు ఇంట్లో ఎవరూ లేనిది గమనించిన దొంగలు ఇంటి తలుపుకు వేసిన ఉన్న తాళాలు పగలగొట్టి ఇంట్లో చొరబడి బీరువాలో దాచుకున్నటువంటి బంగారు ఆభరణాలు దోచుకెళ్ళిన దొంగలు.. అదేవిధంగా పోట్రు అనిల్ ఇంట్లో తెల్లవారుజామున 3 గంటల సమయం నందు ఇంటి గోడ దూకి వెళ్లినటువంటి దొంగ ఇంటి వరండాలో పార్కింగ్ చేసి ఉంచిన బైక్ ను అపహరించుకొని పోయారు ఒకే రోజు పాత సారపాకలో దొంగలు పడడంతో భయబ్రాంతులకు గురవుతున్న పాత సారపాక స్థానిక ప్రజలు..



# తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలి

### - తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ నరాలసత్యనారాయణ

(TUV: Regd no: 74/ 2026)


**(నేషనలిస్ట్ వాయిస్) మార్చి 24, పినపాక ప్రతినిధి.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం :తెలంగాణ ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేయాలని ఆ దిశగా అడుగులు వేయాలని తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ నరాల సత్యనారాయణ కోరారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇండ్ల స్థలం ఇవ్వాలి. ప్రతి తెలంగాణ ఉద్యమ కారుడికి 25 వేల రూపాయల పెన్షన్ సౌకర్యం కల్పించాలి. తెలంగాణ ఉద్యమకారులకు బస్సులలో, రైలు లలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాలి. 15 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా కల్పించాలి. తెలంగాణ ఉద్యమకారులలో చదువుతున్న పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో, ప్రైవేటు కాలేజీలలో ఉచిత విద్యను అందించాలి. తెలంగాణ ఉద్యమకారుల పిల్లలలో ఉన్నత విద్యావంతులు ప్రభుత్వ ఉద్యోగానికి అర్హులు అయితే అవకాశం కల్పించాలి. ఆరోగ్య బీమా కింద ఉద్యమకారుడి కుటుంబంలోని ప్రతి వ్యక్తికి 15 లక్షల బీమా సౌకర్యాన్ని కల్పించే విధంగా ఆరోగ్య కార్డును ఇవ్వాలి. ఉద్యమకారుల సంక్షేమానికి 15 వేల కోట్లతో సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి అని తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ నరాల సత్యనారాయణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. త్వరలో రిజిస్టర్ అయిన, గుర్తింపు పొందిన సంఘాలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి భవిష్యత్తు కార్యాచరణను ప్రకటిస్తామని నరాల

# రాజీ మార్గమే రాజా మార్గం - ఎస్సై సతీష్

**చిట్యాల మార్చి 24 నేషనలిస్ట్ వాయిస్ న్యూస్**




ఈ నెల 28వ తేదీన నిర్వహించబోయే జాతీయ లోక్ అదాలత్ అనేది కక్షిదారులందరికీ ఒక సువర్ణావకాశం అని కోర్టుల చుట్టూ తిరిగే పని లేకుండా, తక్కువ సమయంలో, ఎటువంటి ఖర్చు లేకుండా కేసులను పరిష్కరించుకోవడానికి ఇది సరైన వేదిక అని చిట్యాల ఎస్ఐ సతీష్ అన్నారుశాంతి భద్రతలకు విఘాతం కలగకుండా జరిగిన చిన్నపాటి ఉల్లంఘనలు. రోడ్డు ప్రమాద కేసులు ఇన్సూరెన్స్ మరియు ఇతర నష్టపరిహారానికి సంబంధించిన వివాదాలు కుటుంబ వివాదాలు భార్యాభర్తల మధ్య మనస్పర్థలు, మనోవర్తి వంటి కేసులు.సివిల్ మరియు క్రిమినల్ కొట్టుకున్న, తిట్టుకున్న లేదా ఆస్తి సంబంధిత లోన్ సెటిల్‌మెంట్లకు సంబంధించిన సంవత్సరాల తరబడి కోర్టు మెట్లు ఎక్కాల్సిన అవసరం ఉండదు ఇక్కడ ఇచ్చే తీర్పు సివిల్ కోర్టు డిక్రీతో సమానం. దీనిపై మళ్ళీ అప్పీల్ ఉండదు, కాబట్టి వివాదం అక్కడితో ముగుస్తుంది ఇరు పక్షాల సమ్మతితోనే నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. దీనివల్ల పాత కక్షలు పోయి తిరిగి సత్సంబంధాలు ఏర్పడతాయి.కోర్టుల చుట్టూ తిరుగుతూ కాలాన్ని, డబ్బును వృధా చేసుకోకండి. ఈ నెల 28న జరిగే లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి. రాజీ మార్గమే రాజమార్గమని గుర్తించి మీ సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోండి అని ఎస్ఐ సతీష్ తెలిపారు

# రాజ్యాంగ విలువలకు విరుద్ధమా?

## శంకర్పల్లి డిప్యూటీ ఎమ్మార్వోపై ఆరోపణలు

**నేషనలిస్ట్ వాయిస్ శంకర్పల్లి**

శంకర్‌పల్లి: మండలంలో డిప్యూటీ ఎమ్మార్వో వ్యవహారంపై తీవ్ర ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. అధికారిక సమాచారాన్ని వాట్సాప్ గ్రూపుల ద్వారా కొద్దిమంది ఎంపిక చేసిన రిపోర్టర్లకే పరిమితం చేస్తూ, మిగతా మీడియా ప్రతినిధులకు అందకుండా అడ్డుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజలకు చేరాల్సిన ప్రెస్ నోట్స్, పరిపాలనా వివరాలు, ప్రజా సమస్యలకు సంబంధించిన సమాచారం అందరికీ సమానంగా చేరాల్సిన సమయంలో, వాటిని నియంత్రించడం పారదర్శకతకు విరుద్ధమని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.అక్రిడేషన్ పేరుతో కొందరికి మాత్రమే ప్రాధాన్యం ఇచ్చి, మిగతా రిపోర్టర్లను పక్కన పెట్టడం వ్యవస్థపరమైన వివక్షగా భావించబడుతోంది. గ్రామీణ స్థాయిలో ప్రజలతో మమేకమై పనిచేస్తున్న మీడియా ప్రతినిధులను అధికారిక సమాచార ప్రవాహం నుంచి దూరం పెట్టడం ప్రజల సమాచార హక్కుపై ప్రతికూల ప్రభావం చూపుతోందని విమర్శకులు అంటున్నారు.ఇక స్థానిక వర్గాల నుంచి వినిపిస్తున్న మరో ఆరోపణ ఏమిటంటే, కుల భావజాలంతో కొంతమంది ప్రజల పనులను ఆలస్యం చేస్తున్నారనే అంశం. ఫైళ్లను అవసరం లేకుండా పెండింగ్‌లో ఉంచడం, ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం వంటి చర్యలు జరుగుతున్నాయనే వాదనలు ఉన్నాయి. ఈ ఆరోపణలు నిజమైతే, అది రాజ్యాంగంలోని సమానత్వ సూత్రానికి విరుద్ధంగా పరిగణించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ప్రజాస్వామ్యంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుంది. అలాంటి మీడియాను అడ్డుకోవడం, సమాచారాన్ని కొందరి చేతుల్లోనే కేంద్రీకరించడం ప్రజల్లో అనుమానాలు, అవిశ్వాసాన్ని పెంచే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకుని, సమాచార పంపిణీలో పారదర్శకతను నెలకొల్పే చర్యలు తీసుకోవాలని, ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.




# ఘనంగా హనుమాన్ శోభ యాత్ర అంత రామనము స్మరణమాయం

**దండేపల్లి మార్చ్-(నేషనలిస్ట్ వాయిస్ )**

దండేపల్లి మండలంలో హనుమాన్ దీక్ష స్వాములు ఘనంగా నిర్వహించిన హనుమాన్ శోభ యాత్ర లో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి పాల్గొనడం జరిగింది. ఈ శోభ యాత్ర దండేపల్లి మండలం మ్యాదరిపేట్ గ్రామం శ్రీ భక్తంజనేయస్వామి దేవాలయం నుండి ప్రారంభం అయ్యి ముత్యంపేట హనుమాన్ ఆలయం వద్ద ముగిసింది. ఈ హనుమాన్ శోభ యాత్రలో రఘునాథ్ వెరబెల్లి మరియు మండలం నుండి పెద్ద ఎత్తున హనుమాన్ దీక్ష స్వాములు పాల్గొని భక్తి శ్రద్ధలతో నృత్యాలు చేస్తూ శోభయాత్ర చేపట్టడం జరిగింది. శోభ యాత్ర ముగిసిన అనంతరం ముత్యంపేట దుర్గ ఫంక్షన్ హాల్ లో హనుమాన్ స్వాములు హనుమాన్ చాలీసా పారాయణం చేయడం జరిగింది అనంతరం సామూహిక హనుమాన్ భీక్ష స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ ఈ శోభ యాత్రలో పెద్ద ఎత్తున హనుమాన్ దీక్ష స్వాములు మరియు భక్తులు పాల్గొని హిందువుల ఐక్యత చాటడం గొప్ప పరిణామం అని అన్నారు. హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్క హిందువు తమ వంతు కృషి చేయాలని అన్నారు. హనుమాన్ దీక్ష స్వాములు పేద ఎత్తున ఈ శోభ యాత్రలో పాల్గొని విజయవంత చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గాజుల ముకేశ్ గౌడ్ యువనాయకులు బింగి ప్రవీణ్ వంశీ మండల నాయకులు బందెల రవి గౌడ్, పత్తిపాక సంతోష్, ఎంబడి సురేందర్, గోపతి రాజయ్య, బెడద సురేష్ మోటపలుకుల తులసి, బత్తుల శేఖర్, బోడకుంటి వెంకటేష్, పిట్టల అశోక్, గాడికొప్పుల సురేందర్, చిట్ల శ్రీనివాస్ బోడ సత్యనారాయణ, ముత్తె అనిల్, ముత్తె వెంకటేష్, నలిమెల మహేష్, సిపిరిశెట్టి శ్రీనివాస్, ఎర్రం విజేందర్ మాజీ సర్పంచ్ డాంక లక్ష్మణ్ అరుణ్ కుర్సెంగ సోయం కిషన్ యెలుగురి వేణు ముత్తిలేని మల్లేష్ తతిదరులు పాల్గొన్నారు



# సహారా ఇండియా గ్రూప్ కంపెనీలో డబ్బులు డిపాజిట్ చేసిన వారందరికీ ఎలాంటి షరతులు లేకుండా వెంటనే డబ్బులు అందించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్ డిమాండ్

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి మార్చి 24**

సహారా ఇండియా గ్రూప్ కంపెనీలో డబ్బులు డిపాజిట్ చేసిన వారందరికీ ప్రభుత్వం వెంటనే ఎలాంటి షరతులు లేకుండా వెంటనే డబ్బులు అందించాలని డిమాండ్ తో ఈరోజు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సహారా బాధితులతో కలిసి సిరిసిల్ల ఆర్డిఓ ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించి ఆర్డిఓ గారి ద్వారా ప్రభుత్వానికి వినతిపత్రం అందించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్ మాట్లాడుతూ సహారా ఇండియా గ్రూప్ కంపెనీలో అవసరాలకు ఉపయోగపడతాయని , అధిక వడ్డీ వస్తుందని కోట్లాదిమంది ప్రజలు డబ్బులు వివిధ పద్ధతులలో పొదుపు చేసుకోవడం జరిగిందపోయారన్నారు 2023 నవంబర్ నెలలో సహారా గ్రూప్ అధినేత సుబ్రతా రాయ్ మరణించిన తర్వాత కంపెనీ మూతపడటంతో డబ్బులు డిపాజిట్ చేసిన గడువు ముగిసిన తర్వాత కూడా డిపాజిటర్లకు డబ్బులు చెల్లించకపోవడంతో కోర్టులో కేసు వేయగా సుప్రీంకోర్టు 2023 మార్చి 29వ తేదీన ఈ కంపెనీని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని ఆట్టి కంపెనీ యొక్క ఆస్తులను జప్తు చేసి ఒక సంస్థ ద్వారా డబ్బులు జమ చేసిన వారందరికీ ఒక సంవత్సరం లోపు చెల్లించాలని ఆదేశించడం జరిగిందని అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం బాధితులు డిపాజిట్ డిపాజిట్ చేసిన డబ్బులు ఇవ్వకుండా అనేక నిబంధనలు , షరతులు పెడుతూ 2023 మార్చి నెలలోపు పూర్తయిన అదే విధంగా 10 వేల నుండి 50 వేల లోపు ఉన్నటువంటి వారికి మాత్రమే డబ్బులు చెల్లిస్తూ మిగతా వారందరికీ అన్యాయం చేస్తుందని డబ్బులు డిపాజిట్ చేసిన వారందరూ సహారా ఆఫీసుల చుట్టూ తిరిగి తిరిగి విసిగి వేసారి పోయారన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా డబ్బులు డిపాజిట్ చేసిన వారందరికీ వెంటనే అందించాలని లేకుంటే రాబోయే రోజుల్లో సహారా బాధితులందరితో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జవ్వాజి విమల , కోడం రమణ సిపిఎం నాయకులు ఆడెపు రజిత , సందుపట్ల పోచమల్లు , గోవర్ధన్ సహారా బాధితులు బొడ్డు వీరేశం , నందం , లక్ష్మీపతి , నరేష్ , సదానందం , కవిత , సుజాత , లక్ష్మి , లావణ్య తదితరులు పాల్గొన్నారు.



# నేడు పెన్షనర్ల బ్లాక్ డే

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 24**

ఆల్ ఇండియా స్టేట్ పెన్షనర్స్ ఫెడరేషన్ పిలుపులో భాగంగా మార్చి 25న పెన్షన్ వాలిడేషన్ యాక్ట్ 2025 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లావ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో పెన్షనర్లు బ్లాక్ డే పాటిస్తూ పెన్షనర్లను వివిధ రకాలుగా విభజించవద్దని గత సంవత్సరం మార్చి 25న పార్లమెంట్ ఆమోదించిన చట్టాన్ని రద్దు పరచాలని మండల తహసీల్దారుల ద్వారా ప్రధానమంత్రి కి విజ్ఞాపన పత్రాలని ఇవ్వనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఎం సుబ్బయ్య టి వేణు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టి కలెక్టర్ ద్వారా ప్రధానమంత్రి కి వినతి పత్రాన్ని ఇవ్వనున్నట్లు తెలిపారు. జిల్లాలోని పెన్షనర్లు అందరూ ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

# ఉత్తమ ప్రతిభ అవార్డు అందుకున్న డాక్టర్,భి.వసుంధర

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 24**

ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి.వసుంధర కు ప్రతిష్టాత్మకమైన ఉత్తమ ప్రతిభా అవార్డు మంగళవారం మరియు సర్టిఫికెట్‌ను జిల్లా క్షయవ్యాధి నివారణ అధికారి డా.సుబ్బారావు, ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. వేణుమాధవ్ అందజేశారు. ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం సందర్భంగా జిల్లాలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ సత్కారం జరిగింది. క్షయవ్యాధి నిర్మూలన దిశగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను గ్రామీణ స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడం, రోగులను గుర్తించి వెంటనే చికిత్స అందించడం, వారికి నిరంతర పర్యవేక్షణ కల్పించడం వంటి అంశాల్లో డాక్టర్ వసుంధర విశేష కృషి చేశారు.ప్రత్యేకంగా సుబ్లేడు పీహెచ్‌సీ పరిధిలో క్షయవ్యాధి కేసులను త్వరగా గుర్తించడం, మందుల వినియోగంపై రోగులకు అవగాహన కల్పించడం, పూర్తి కోర్సు పూర్తిచేయించేలా కృషి చేయడం ద్వారా టిబి నియంత్రణలో మంచి ఫలితాలు సాధించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్షయవ్యాధి నియంత్రణలో డా,వసుంధర సేవలు ఆదర్శప్రాయంగా ఉన్నాయని కొనియాడారు. ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో పని చేస్తూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. అదేవిధంగా జిల్లా క్షయవ్యాధి నివారణ అధికారి డా. సుబ్బారావు, ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. వేణుమాధవ్ మాట్లాడుతూ క్షయవ్యాధి నిర్మూలనలో ప్రతి ఆరోగ్య కార్యకర్త పాత్ర కీలకమని, డా. వసుంధర వంటి వైద్యులు చూపుతున్న అంకితభావం ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు,




# గౌడ కులస్తులు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలి


## సామాజిక సేవ కార్యక్రమాలలో ముందు ఉండాలి

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పిలుపు

**శంషాబాద్. మార్చి 24. నేషనలిస్ట్ వాయిస్**

లి గౌడ కులస్తులు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సూచించారు . శంషాబాద్ గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మండల స్థాయి ఆత్మీయ సమ్మేళనానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే లిప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన గౌడ కులస్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గౌడ కులస్తుల అభివృద్ధికి. సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని తెలిపారు. గీతా కార్మికుల సంక్షేమానికి గౌడ కులస్తుల అభివృద్ధికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, కుల వృత్తిని నమ్ముకున్న వారికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.సంఘటితంగా ఉండి కుల అభివృద్ధికి కృషి చేయాలని, సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ముద్దగౌని వేణు గౌడ్ మాట్లాడుతూ మండలంలోని కార్మికులు. గౌడ కులస్తులు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. స్థానిక సంస్థలతోపాటు చట్టసభల్లో మన ప్రాతినిధ్యం పెరగాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. గౌడ కులస్తులందరూ ఏకతాటిపై ఉండి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని వేణు గౌడ్ సూచించారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల గౌడ సంఘం నాయకులు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్. మండల నాయకులు పంతంగి విట్టలయ్య గౌడ్. రాళ్ల బండి పవన్ కుమార్ గౌడ్. కొండ గణేష్ గౌడ్. పెద్ద షాపూర్ సర్పంచ్ దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్. పాలమాకుల సర్పంచ్ కోటేశ్వర్ గౌడ్. సుల్తాన్ పల్లి సర్పంచ్ ప్రభాకర్ గౌడ్. జూకల్ సర్పంచ్ రాళ్లబశీడి అయిలమ్మ. మండల నాయకులు ఈదుల నరసింహా గౌడ్. సరికొండ కరుణాకర్ గౌడ్. గుడాల కృష్ణ గౌడ్. పారేపల్లి శ్రీనివాస్ గౌడ్. పిడికిరాళ్ల అశోక్ కుమార్ గౌడ్. సార అంజయ్య గౌడ్. పంతంగి శ్రీనివాస్ గౌడ్. గౌరిగే నందరాజు గౌడ్. కాసుల బాలరాజు గౌడ్. నందిగామ రాజశేఖర్ గౌడ్. పవన్ గౌడ్. భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. సంఘం తరపున ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను ఘనంగా సన్మానించి, తమ సమస్యలపై వినతి పత్రం అందజేశారు.






# యాసంగి ధాన్యం కొనుగోళ్లకు సన్నద్ధం కావాలి

## - కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌళిక సదుపాయాలు ఉండాలి - జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్, నేషనలిస్ట్ వాయిస్ మార్చి 24**

యాసంగి సీజన్ ధాన్యం కొనుగోళ్లకు అధికారులు సన్నద్ధం కావాలని, కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. ఈ ఏడాది యాసంగి ధాన్యం కొనుగోళ్ల ప్రణాళికపై జిల్లా ధాన్యం కొనుగోలు కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది యాసంగి సీజన్ లో 2 లక్షల 73 వేల 550 ఎకరాల్లో వరి ధాన్యం సాగైందని తెలిపారు. 6 లక్షల 46వేల 320 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అంచనా వేస్తున్నామని, 3 లక్షల 67 వేలా 776 మెట్రిక్ టన్నుల ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని అన్నారు. జిల్లాలో ఐకెపి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, డిసిఎంఎస్, హాకా ద్వారా 322 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా పౌరసరఫరాలు, కో-ఆపరేటివ్, డి ఆర్ డి ఓ, మార్కెటింగ్ తదితర శాఖల అధికారులు ఇందుకు సన్నద్ధంగా ఉండాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో తార్పాలిన్, తేమయంత్రాలు, బరువుతూచే యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, డ్రైయర్లు, కాలిపర్స్ వంటి సదుపాయాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. రైతులకు అవసరమైన అన్ని వసతులు కల్పించాలని అన్నారు. పూర్తిగా పక్వానికి వచ్చిన ధాన్యం మాత్రమే కోసేలా రైతులకు, హార్వెస్టర్ల యజమానులకు అవగాహన కల్పించాలని సూచించారు. రైస్ మిల్లులకు ధాన్యం కేటాయింపు ధాన్యం, రవాణా తదితర ఏర్పాట్లు నిబంధనల ప్రకారం జరగాలని ఆదేశించారు. అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, లోతట్టు




ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయవద్దని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, అడిషనల్ డీసీపీ వెంకటరమణ, జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగారావు, పౌరసరఫరాల సంస్థ డిఎం రజనీకాంత్, డి.ఆర్.డి.ఓ శ్రీధర్, డి.సి.ఓ రామానుజాచార్య, డిఎమ్ఓ షాబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# పినపాక నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి వినతిపత్రం

**(నేషనలిస్ట్ వాయిస్) మార్చి 24, పినపాక ప్రతినిధి.**

పినపాక నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈరోజు వినతిపత్రం సమర్పించారు. నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో నెలకొన్న పలు ప్రాధాన్య సమస్యలను వివరించి, వాటి పరిష్కారం కోసం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.ప్రధాన సమస్యలు మరియు అభ్యర్థనలు,తాగునీటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. కాలువల వ్యవస్థ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.సిమెంట్ రహదారులు, వీధి దీపాల కొరత,పాత రహదారుల మరమ్మతులు మరియు కొత్త రహదారుల నిర్మాణం అవసరం వ్యవసాయం మరియు భూముల సమస్యలు, పోడు భూముల సమస్యలను పరిష్కరించి, అర్హులైన రైతులకు భూములపై హక్కులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతుల మెరుగుదల వైద్య సిబ్బంది & పరికరాల కొరత నివారణ. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి అదనపు తరగతి గదుల నిర్మాణం అవసరమైన సదుపాయాల కల్పన, అంగన్వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు మణుగూరు అభివృద్ధి మణుగూరు మండలంలోని మణుగూరు మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ వినతిపత్రంపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పినపాక నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, మణుగూరు.

# శంకర్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాధి దినోత్సవం

## ర్యాలీ నిర్వహించిన ఆసుపత్రి డాక్టర్, సిబ్బంది

**నేషనలిస్ట్ వాయిస్ , శంకర్ పల్లి;**

ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా మంగళవారం శంకర్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్‌సీ)లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పిహెచ్‌సీ సిబ్బంది ఆధ్వర్యంలో పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించి క్షయవ్యాధి లక్షణాలు, నివారణ చర్యలు, సమయానికి పరీక్షలు చేయించుకోవడం, పూర్తిస్థాయి చికిత్స తీసుకోవడం వంటి అంశాలపై ప్రజలకు వివరించారు. క్షయ వ్యాధి పూర్తిగా నయం అయ్యే వ్యాధి అని, ప్రభుత్వం ఉచితంగా పరీక్షలు మరియు మందులు అందిస్తోందని తెలియజేయడం జరిగింది. అనంతరం "టిబి ముక్త్ భారత్" లక్ష్యాన్ని సాధించేందుకు పిహెచ్‌సీ సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. దేశాన్ని క్షయ వ్యాధి రహితంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా అవగాహన పెంచాలని, లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రేవతి రెడ్డి, టంగుటూరు ఆసుపత్రి డాక్టర్, వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు కార్యక్రమం ద్వారా గ్రామంలో టిబి వ్యాధిపై అవగాహన పెంపొందించి ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి దోహదపడుతుందని డాక్టర్ తెలిపారు.






# ఘనంగా గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాలలో అభివృద్ధి కార్యక్రమం

**(నేషనలిస్ట్ వాయిస్) మార్చి 24, పినపాక ప్రతినిధి.**

బూర్గంపహాడ్, వెరిస్క్ అనలిటిక్స్ కంపెనీ, హైదరాబాద్ వారి ఆర్థిక సహకారంతో సమరిటన్స్ ఫర్ ద నేషన్ సంస్థ ఆధ్వర్యంలో బూర్గంపహాడ్ గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాలలో అభివృద్ధి కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంస్థ ఫౌండర్ రామ్ కుమార్ హాజరయ్యారు. సుమారు రూ. 3,50,000 వ్యయంతో ఒక అదనపు తరగతి గది మరియు ఒక వాష్‌రూమ్ నిర్మించి విద్యార్థుల వినియోగానికి అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన రామ్ కుమార్, గిరిజన మరియు గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడం సమాజ బాధ్యత అని, ఇలాంటి సేవా కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్తుకు దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ లాల్, ఉపాధ్యాయ బృందం మరియు ఇతరులు పాల్గొన్నారు.





# లీగల్ మెట్రాలజీ అధికారితో చర్చించిన కన్స్యూమర్ జిల్లా చైర్మన్ సారిక లింగయ్య

## - వినియోగదారుల హక్కులపై స్పష్టమైన వివరణ
## - తప్పుడు తూనికలపై ఫిర్యాదు చేయాలని సూచన
## - పారదర్శక వ్యాపార విధానాలకు ప్రాధాన్యం

**(నేషనలిస్ట్ వాయిస్) మార్చి 24, పినపాక ప్రతినిధి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కరకగూడెం మండలంలోని తునికలు, కొలతల క్యాంపు పరిధిలో వినియోగదారుల హక్కులపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో లీగల్ మెట్రాలజీ అధికారి సుభాష్‌తో కలిసి కన్స్యూమర్ రైట్స్ జిల్లా చైర్మన్ సారిక లింగయ్య, డిప్యూటీ చైర్మన్ సిహెచ్ దామోదర్ పాల్గొని పలు కీలక అంశాలపై వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వ్యాపారులు ఉపయోగించే తూకాలు, కొలత పరికరాలు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉండాలని తెలిపారు. తూకాలు సరిగ్గా పనిచేస్తున్నాయో లేదో సమయానుకూలంగా తనిఖీలు జరిపించుకోవాలని వ్యాపారులకు సూచించారు. వినియోగదారులు కొనుగోలు చేసే ప్రతి వస్తువులో సరైన బరువు, కొలతలు పొందే హక్కు కలిగి ఉన్నారని, ఇది వారి ప్రాథమిక హక్కులలో ఒకటని స్పష్టం చేశారు.అలాగే, ఎక్కడైనా తప్పుడు తూనికలు, తక్కువ కొలతలు లేదా మోసపూరిత చర్యలు గమనించినట్లయితే వినియోగదారులు మౌనంగా ఉండకుండా వెంటనే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. లీగల్ మెట్రాలజీ చట్టం ప్రకారం ఇలాంటి తప్పిదాలకు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా ప్రజల్లో చైతన్యం పెంపొందించడం మాత్రమే కాకుండా, వ్యాపారులు కూడా పారదర్శకంగా వ్యవహరించేలా చేయడమే ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. వినియోగదారుల హక్కులు కాపాడబడినప్పుడే సమాజంలో న్యాయం, నమ్మకం పెరుగుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, వ్యాపారులు పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఇలాంటి కార్యక్రమాలు తరచుగా నిర్వహించడం ద్వారా వినియోగదారుల హక్కుల పరిరక్షణకు మరింత బలం చేకూరుతుందని వారు అభిప్రాయపడ్డారు.



# శ్రీలీల ట్రాక్ చూసేందుకు మహిళల ఆసక్తి


## ఉస్తాద్ భగస్ సింగ్‌పై హరీష్ శంకర్



పవర్ స్టార్ పవన్ కల్యాణ్ కథానాయకుడిగా దర్శకుడు హరీశ్ శంకర్ తెరకెక్కించిన చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'. తాజాగా దీని ప్రచారంలో భాగంగా హరీశ్ శంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సినిమాకు వస్తున్న స్పందనపై ఆయన మాట్లాడుతూ.. సెకండ్ హాఫ్‌లో వచ్చే శ్రీలీల ఎపిసోడ్ మహిళా ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటోందని తెలిపారు. 'నిజం చెప్పాలంటే.. రెండో భాగంలో శ్రీలీల ట్రాక్ చూడటం కోసమే మహిళలు భారీగా థియేటర్లకు వస్తున్నారు. పవన్ కల్యాణ్‌ను రెండు గంటల పాటు అభిమానులు వారు కోరుకున్నవిధంగా చూసుకోదగ్గ చిత్రమిది. కుటుంబ ప్రేక్షకులందరూ కలిసి ఆస్వాదించేలా ఉంది. నేను ఈ చిత్రం విషయంలో చాలా సంతోషంగా ఉన్నాను' అని అన్నారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించిన ఈ మూవీలో పవన్‌కు జోడీగా శ్రీలీల, రాశీఖన్నా నటించగా.. పార్తీబన్ విలన్ పాత్రలో కనిపించారు.


# పెద్ది టీజర్ కోసం అభిమానుల ఆసక్తి

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న తాజా చిత్రం 'పెద్ది' పై రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాలో చరణ్ రఫ్ అండ్ మాస్ పాత్రలో కనిపించబోతున్నాడు. ఇటీవల విడుదలైన ఈ సినిమా రెండో సింగిల్ 'రై రై రా రా' సోషల్ మీడియాలో సంచలనం సృష్టించగా.. ముఖ్యంగా రామ్ చరణ్ ఎనర్జిటిక్ డ్యాన్స్ మూమెంట్స్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. మరోవైపు ఈ సినిమా షూటింగ్ చివరి దశకు చేరుకుంది. ప్రస్తుతం గచ్చిబౌలి స్టేడియంలో క్రూషియల్ షెడ్యూల్‌తో బిజీగా ఉంది చిత్ర యూనిట్. నాలుగు రోజుల పాటు ఈ షెడ్యూల్ షూటింగ్ జరగనుందని సమాచారం. ఇక పెద్ది సినిమా నుంచి టీజర్ రిలీజ్‌కు రెడీ అవుతున్నారు మేకర్స్. అఫీషియల్ కన్ఫర్మేషన్ లేకపోయినా, రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా మార్చి 27న పెద్ది టీజర్ విడుదలయ్యే అవకాశం ఉంది. అయితే, చరణ్ బర్త్ డేకి మరో మూడు రోజుల సమయం మాత్రమే ఉంది. కానీ, ఇప్పటి వరకు పెద్ది టీమ్ నుంచి టీజర్ గురించి ఎలాంటి అప్డేట్ లేదు.
మెగాభిమానులు మాత్రం ఈసారి తమ అభిమాన హీరో బర్త్ డేని గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసుకోబోతున్నారు. మార్చి 26 సాయంత్రం నుంచి హైదరాబాద్ శిల్పకళా వేదికలో గ్రాండ్ ఈవెంట్ ఎ÷-లాన్ చేస్తున్నారు. ఈ వేడుకకు రామ్ చరణ్ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని గ్రాండ్ సక్సెస్ చేయడానికి సిద్ధమవుతున్నారు. పెద్ది చిత్రం ఏప్రిల్ 30న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుండగా.. నార్త్ అమెరికాలో మార్చి 26 నుంచి అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభం కానున్నాయి. ఇక్కడి నుంచి పెద్ది సౌండ్ గట్టిగా ఉంటుందని నమ్ముతున్నారు మెగాభిమానులు.




# ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన మోహన్‌లాల్

మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ తన వ్యక్తిత్వ హక్కుల రక్షణ కోసం ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తన అనుమతి లేకుండా తన పేరు, గొంతు, ఫోటోలు, సంతకం లేదా తన నటనకు సంబంధించిన ప్రత్యేకమైన హావభావాలను వాణిజ్య ప్రయోజనాల కోసం ఏ ఒక్కరూ వాడుకోకుండా చూడాలని ఆయన తన పిటిషన్‌లో కోరారు. ముఖ్యంగా ప్రస్తుత కాలంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని ఉపయోగించి తన రూపాన్ని మార్చడం , తన గొంతును అనుకరిస్తూ తప్పుడు ప్రకటనలు చేయడం వంటివి తన గౌరవానికి భంగం కలిగిస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డిజిటల్ ఎ÷-లాట్‌ఫారమ్‌లు, అనామక వ్యక్తులు తన 'మోహన్ లాల్' అనే బ్రాండ్‌ను అక్రమంగా వాడుకోకుండా వెంటనే స్టే ఇవ్వాలని ఆయన న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. అయితే జస్టిస్ జ్యోతి సింగ్ నేతృత్వంలోని బెంచ్ ఈ పిటిషన్‌ను విచారించనుంది. గతంలో బాలీవుడ్ దిగ్గజాలు అమితాబ్ బచ్చన్, అనిల్ కపూర్, సోనాక్షి సిన్హాతో పాటు టాలీవుడ్ స్టార్ జూనియర్ ఎన్టీఆర్ కూడా తమ ఇమేజ్ దుర్వినియోగం కాకుండా ఇదే తరహాలో ఢిల్లీ హైకోర్టు నుండి రక్షణ పొందిన విషయం తెలిసిందే. కోర్టు గనుక మోహన్ లాల్‌కు అనుకూలంగా తీర్పునిస్తే, ఆయన అనుమతి లేకుండా ఆయన బొమ్మలతో టీ-షర్టులు అమ్మడం, మీమ్స్‌లో వాణిజ్య ప్రకటనలు జోడించడం లేదా ఆయన గొంతుతో ౦ఎ వీడియోలు సృష్టించడం వంటివి చట్టరీత్యా నేరాలుగా పరిగణించబడతాయి. ప్రస్తుతం ఆయన నటిస్తున్న 'దృశ్యం 3' సినిమా కోసం అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు.



# అట్లీ-అల్లు అర్జున్ కాంబోపై భారీ అంచనాలు

## సోషల్ మీడియాలో లయన్ పోస్టర్‌పై ఆసక్తి

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మరియు మాస్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ 'ఎఎ22'పై అంచనాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. ఇప్పటికే ఈ సినిమా సౌత్‌తో పాటు నార్త్ ఇండియాలోనూ భారీ హైప్‌ను క్రియేట్ చేసింది. అయితే ఇప్పటివరకు ఈ చిత్రానికి సంబంధించిన ఎలాంటి అధికారిక ప్రమోషనల్ కంటెంట్ విడుదల చేయకుండా మేకర్స్ గట్టి సీక్రసీని మెయింటైన్ చేస్తున్నారు. ఇటీవల అట్లీ తన సోషల్ మీడియాలో షేర్ చేసిన లయన్ పోస్టర్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఆ పోస్టర్‌లో సింహం ముఖం రెండు వేర్వేరు భాగాలుగా కనిపించడం విశేషం. దీనితో సినిమాలో అల్లు అర్జున్ డ్యూయల్ రోల్‌లో కనిపించనున్నారా? లేక ఒక క్లిష్టమైన, మల్టీ-లేయర్డ్ క్యారెక్టర్‌లో నటిస్తున్నారా? అన్న సందేహాలు అభిమానుల్లో మొదలయ్యాయి. అట్లీ పోస్టర్‌కు జతచేసిన 'నీలా ఎవరూ ఉండలేరు, అదే నీ శక్తి' అనే క్యాప్షన్ మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇది హీరో పాత్రలో ఉన్న విభిన్న కోణాలను సూచిస్తోందని సినీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ సుమారు రూ.600 కోట్ల భారీ బ్జడెట్‌తో తెరకెక్కిస్తోంది. ఈ స్థాయి వ్యయంతో రూపొందుతున్న ఈ సినిమా భారతీయ సినిమా చరిత్రలోనే అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల్లో ఒకటిగా నిలిచే అవకాశముంది. అల్లు అర్జున్ ఇప్పటికే పాన్-ఇండియా స్టార్‌గా తన స్థాయిని నిరూపించుకోగా, అట్లీ తన మాస్ కమర్షియల్ టేకింగ్‌తో వరుస విజయాలు అందుకున్న దర్శకుడు. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో, ట్రేడ్ వర్గాలు ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు పెట్టుకున్నాయి. బాక్సాఫీస్ వద్ద కొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని భావిస్తున్నారు. అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా ఏప్రిల్ 8న ఈ చిత్రానికి సంబంధించిన టీజర్ విడుదల చేసే అవకాశముందని సమాచారం. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉన్నప్పటికీ, అభిమానులు మాత్రం ఆ తేదీ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే అట్లీ షేర్ చేసిన లయన్ పోస్టర్ నిజంగానే అల్లు అర్జున్ పాత్రపై హింట్ ఇస్తుందా? లేక ఇది కేవలం ఆసక్తి రేకెత్తించే ప్రమోషనల్ స్టాటజ్రీనా? అన్నది తెలియాలంటే టీజర్ రిలీజ్ వరకు వేచి చూడాల్సిందే.

PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656